RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:38 MONDAY,JULY 6,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :38 సోమవారం, జూలై 6, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంప్రదాయ కుల వృత్తుల కళాకారులకు స్టాల్స్



- ఆషాఢ బోనాల సందర్భంగా జూలై 16 నుంచి హైదరాబాద్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో చేతివృత్తి కళాకారుల వస్తు ప్రదర్శన అమ్మకాలు ప్రారంభం.
- బోనాల మట్టి కుండలు తదితర వస్తువులు ప్రజలు కొనుగోలు చేసి చేతివృత్తులను ప్రోత్సహించాలి ... మంత్రి పొన్నం ప్రభాకర్.

**హైదరాబాద్, జూలై 5 :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల మహోత్సవాల సందర్భంగా జూలై 16 నుంచి హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్ (పెద్ద అంబేద్కర్ విగ్రహం పక్కన) రాష్ట్రస్థాయి చేతివృత్తి కళాకారుల వస్తు ప్రదర్శన అమ్మకాల మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బోనాల పండుగకు అవసరమైన అన్ని రకాల చేతి వృత్తుల ఉత్పత్తులు ఒకే వేదిక పై ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ సంప్రదాయ కళలు, గ్రామీణ వృత్తిదారులకు ఈ మేళా మిగతా2లో



## కన్నెపల్లి పర్యటన

**కేటీఆర్ కాన్వాయ్‌ను అడ్డుకున్న పోలీసులు**



- కన్నెపల్లి పంప్‌హౌస్ పర్యటనకు బయలుదేరిన కేటీఆర్
- జనగామ జిల్లా పెంబర్తి వద్ద కాన్వాయ్‌ను అడ్డుకున్న పోలీసులు
- భారీ కాన్వాయ్‌కు అనుమతి లేదంటూ పోలీసుల అభ్యంతరం
- కేటీఆర్, బీఆర్ఎస్ నేతలతో పోలీసుల స్వల్ప వాగ్వాదం
- చర్చల తర్వాత కేటీఆర్ పర్యటనకు అనుమతి

**తెలంగాణ పత్రిక :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌కు జనగామ జిల్లాలో పోలీసుల నుంచి అడ్డంకి ఎదురైంది. కన్నెపల్లి పంప్ హౌస్ పర్యటనకు భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన ఆయనను పెంబర్తి వద్ద పోలీసులు 2లో



## ఉద్యోగాల భర్తీపై పోలీస్ శాఖ కీలక ప్రకటన..

-ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఖాళీలు ఉన్నాయో తెలుసా..?

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

తెలంగాణలో పోలీస్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ప్రభుత్వం బిగ్ గుడ్ న్యూస్ చెప్పింది. మొత్తం 7,437 పోస్టుల భారీ భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక ప్రకటన విడుదల చేసింది. పోలీస్ శాఖతో పాటు ఫైర్, జైళ్లు, ఎస్పీఎఫ్ విభాగాల్లో త్వరలోనే నోటిఫికేషన్లు రానున్నాయి. ఈ వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాంపోలీస్ కొలువు మిగతా11లో



వెన్నతో శివలింగానికి పునర్నిర్మ 2

## ప్రతి 12 ఏళ్లకోసారి శివలింగంపై పిడుగు పడుతుంది

అయినా చెక్కుచెదరని ఈ శివాలయం రహస్యం ఏంటి.?

## రాష్ట్రంలో ప్రతి రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజా పాలన సాగిస్తున్నాం



**ఉద్దేశపూర్వకంగా బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు**

**తెలంగాణ పత్రిక:** రాష్ట్రంలోని ప్రతి రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజా పాలన కొనసాగించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు మిగతా2లో



## ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత

కల్లూరు మండలంలో 15 కోట్ల వ్యయం తో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ..

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు..

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..

2



## సర్కారు బడుల వైపు ప్రజల అడుగులు

**రేవంత్ రెడ్డి పాలనలో పూర్వ వైభవం పొందుతున్న ప్రభుత్వ పాఠశాలలు**

**తెలంగాణ పత్రిక:** రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణల ఫలితంగా తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలకు మళ్లీ పూర్వ వైభవం వస్తోంది. ఒకప్పుడు విద్యార్థుల కొరతతో మూతపడిన సర్కారు బడులు ఇప్పుడు తిరిగి కళకళలాడుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏళ్లుగా మూతబడి ఉన్న పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం నుంచి మళ్లీ తెరుచుకుంటుండటం విశేషం. జగిత్యాల జిల్లాలోనే 13 ప్రభుత్వ మిగతా2లో

## దేశవ్యాప్తంగా భారీ వర్షాల హెచ్చరిక...!

11



## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంత్రి జూపల్లి

**ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న మంత్రి**

**తెలంగాణ పత్రిక:** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలియజేసినారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డుకు సంబంధించిన రేణుక రామ నరసింహకు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీం పాషాతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల దంపతులకు మంత్రి జూపల్లి కృష్ణారావు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కులం, మతం, వర్గం, రాజకీయ అనుబంధం చూడకుండా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తున్నామని చెప్పారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. పేదల మిగతా2లో

## తెలంగాణలో పెన్షన్ల స్కామ్‌కు చెక్

- తెలంగాణలో భారీ పెన్షన్ల కుంభకోణం గుర్తింపు
- లక్ష మంది అనర్హులు, మృతుల పేర్లతో డబ్బు డ్రా చేస్తున్నట్లు వెల్లడి
- అనర్హులను తొలగించి, వారి స్థానంలో కొత్తవారికి అవకాశం
- రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 3 లక్షల మందికి పెన్షన్ల మంజూరుకు నిర్ణయం




## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ తప్పనిసరి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక:** పదేళ్లపాటు ఇరిగేషన్ శాఖను బీఆర్ఎస్ నాశనం చేసిందని, బీఆర్ఎస్ ఏది ముట్టుకుంటే అది నాశనమని,దోచుకోడానికే ప్రాజెక్టులు 11లో

## రేషన్ కార్డు, కొత్త ఫించన్ల కోసం ఎదురు చూసే వారికి గుడ్‌న్యూస్.. అప్లై చేసిన 48 గంటల్లోనే..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి తెలంగాణ సర్కార్ అదిరిపోయే శుభవార్త చెప్పింది. అర్హులైన ప్రతి ఒక్కరికి ధరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోనే రేషన్ కార్డును జారీ చేసే విధంగా వ్యవస్థను తీర్చి దిద్దామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అర్హత గల ప్రతి ఫ్యామిలీకి వీలైనంత వేగంగా సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంలో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి తెలంగాణ ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త చెప్పింది. అర్హులైన ప్రతి మిగతా11లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
GENERAL NEWS

# రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంప్రదాయ కుల వృత్తుల కళాకారులకు స్టాల్స్

బోనాల పండుగకుఅవసరమైన అన్ని రకాల చేతి వృత్తుల ఉత్పత్తులు ఒకే వేదికపై ప్రజలకు అందంబాటులో ఉండేలా ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ సంప్రదాయ కళలు, గ్రామీణ వృత్తిదా రులకు ఈ మేళా గొప్ప వేదికగా నిలుస్తుందని, బోనాలు కేవలం ఆధ్యాత్మిక ఉత్సవమే కాకుండా తెలంగాణ సంస్కృతి, కళలు, చేతివృత్తుల వైభవాన్ని ప్రతిబింబించే మహోత్సవమని అన్నారు .రాష్ట్రవ్యాప్తంగా కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, విశ్వబ్రాహ్మణ, పద్మశాలి, నేత కళాకారులు, బంగారు పనివారు, రాతి శిల్పులు, బుట్టల తయారీదారులు, తోలు కళాకారులు తదితర సంప్రదాయ కులవృత్తులకు చెందిన కళాకారులు తమ ఉత్పత్తులను నేరుగా ప్రజలకు విక్రయించే అవకా శాన్ని ఈ మేళా కల్పిస్తోందని తెలిపారు. బోనాల సందర్భంగా అవసరమయ్యే మట్టి బోనం కుండలు, మట్టి దీపాలు, వెదురు బుట్టలు, గంపలు, జల్లెడలు, పిత్తళి ,రాగి చెంబులు, కలశాలు, ఘటాలు, గంటలు, పూజా సామగ్రి, వెదురు అలంకరణ వస్తువులు, పూల దండలు, తోరణాలు, బోనం అలంకరణ వస్త్రాలు, గాజులు, పూసల అలంకరణ సామగ్రి, పోతురాజు ఉపయోగించే కొరడాలు, కాళ్ల గజ్జెలు, డప్పులు, డోలు వంటి సంప్రదాయ వాద్యాలు, చెక్కతో తయారుచేసిన పూజా పీటలు, చిన్న మండపాలు తదితర అనేక వస్తువులు ఈ మేళాలో అందుబాటులో ఉంటాయని మంత్రి వివరించారు.బోనాల పండుగతో కుమ్మరి, మేదరి, కంసాలి, వడ్రంగి, డప్పు కళాకారులు, పూల వ్యాపారులు, వస్త్ర కళాకారులు తదితర వేలాది మంది సంప్రదాయ చేతివృత్తిదారులకు ఉపాధి లభిస్తుందని, ఈ మేళా వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడటమే కాకుండా తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.గత ఏడాదితో పోలిస్తే ఈసారి మరింత ఎక్కువ మంది చేతివృత్తి కళాకారులకు అవకాశం కల్పిస్తూ, అధిక సంఖ్యలో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో కుమ్మరి, మేదరి, వడ్రంగి, గీత కార్మికులు, పూసల కళాకారులు, కంచరి, నేత తదితర వృత్తుల వారు విజయవంతంగా తమ ఉత్పత్తులను విక్రయించారని, ఈసారి ఇంకా ఎక్కువ కులవృత్తులకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని చెప్పారు.ప్రజా ప్రభుత్వం చేతివృత్తుల పరిరక్షణకు, సంప్రదాయ కళాకారుల జీవనోపాధి బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వారి ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం, ఆదాయాన్ని పెంచడం, యువతను సంప్రదాయ వృత్తుల వైపు ప్రోత్సహించడం ఈ మేళా ప్రధాన లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ ఆధ్వర్యంలో వివిధ కుల వృత్తుల కళాకారులకు హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏగ్రౌండ్స్‌లో నేరుగా అమ్మకాలు నిర్వహించే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. బోనాల ఉత్సవాలసందర్భంగా నగరానికి వచ్చే లక్షలాది మంది భక్తులు ఈ మేళాను సందర్శించిచేతివృత్తుల ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా కళాకారుల కుటుంబాలకు అండగా నిలవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మనం కొనుగోలు చేసే ప్రతి చేతి ఉత్పత్తి ఒక కళాకారుడికుటుంబానికి భరోసా, ఒక సంప్రదాయ వృత్తికి జీవం అని పేర్కొన్న మంత్రి, తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ చేతివృత్తులకు కొత్త ఊపునిచ్చే ఈ మేళానువిజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూభాగస్వాములు కావాలని కోరారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలోనిర్వహిస్తున్న ఈ రాష్ట్రస్థాయి చేతివృత్తుల మేళాను ప్రోత్సహించేందుకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున ఈ మేళాను సందర్శించి సంప్రదాయ చేతివృత్తులను ఆదరించివిజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో ప్రతి రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజా పాలన సాగిస్తున్నాం

ఆదివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు.మండల కేంద్రంలో మురుగు కాలువ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిం దని, 143 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరిగిందని తెలిపారు. అర్హులైన పెంకు టిల్లు ఉన్నవారికి,సొంత స్థలం కలిగిన వారికి ఇందిర మ్మ ఇండ్ల పథకం వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, రేషన్ కార్డులు జారీ చేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించేలా క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో 36 కోట్ల రూపాయలతో 56 కిలోమీటర్ల మేర రహదారులు, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 63 కోట్ల రూపాయల వ్యయంతో రహదారులు నిర్మించడం జరుగుతుందని, భీమారం మండల పరిధిలో 6 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అమృత్ 2.0 పథకం క్రింద ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నిరంతరం త్రాగునీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనంపై కొందరు ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నా రని, సోషల్ మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలలో ఆందోళనలు కలిగిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో రహదారి విస్తరణలో వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని,1 కోటి 60 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి నిధులతో బైపాస్ రోడ్డు నిర్మించడం జరుగుతుందని, 1 కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 20 షాపులలో పేద వ్యాపార స్తులకు ప్రాధాన్యత ఇచ్చి కేటాయించడం జరుగుతు ందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...12 కోట్ల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో చెన్నూర్ నియోజకవర్గంలో రహదారులు, మురుగు కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని గ్రామాలలో రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సి.సి. మురుగు కాలువలలో మ్యాజిక్ సోక్ ఫీట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, తద్వారా భూగర్భ జల శాతాన్ని పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.డిఎంఎఫ్ టి,సిఎస్ ఆర్ నిధులతో భీమారంలో అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మైనారిటీ సంక్షేమ వసతి గృహంలో మధ్యాహ్న భోజనం విషయంలో ఏర్పడిన గందరగోళంలో ఎలాంటి వాస్తవం లేదని, కొంతమంది ఉద్దేశపూర్వకంగా పిల్లలతో అబద్ధాలు చెప్పించారని, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యారంగంలో మంచిర్యాల జిల్లా 3వ స్థానంలో ఉందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు ఇతర ప్రభుత్వ సంబంధిత విద్యా సంస్థలలో ఈ సంవత్సరం నో అడ్మిషన్ బోర్డులు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 3 వేల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధి ప ప్రత్యేక దృష్టి సారిస్తుందని, విద్యాసంస్థలలో సి.సి. కెమెరాల తో పర్యవేక్షించడం జరుగుతుందని, విద్యార్థులకు 200 శాతం కాస్మోటిక్, 40 శాతం డైట్ చార్జీలు పెంచి అందించడం జరుగుతుందని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం భోజనశాలలు,అదనపు తరగతి గదులు నిర్మించడం జరుగుతుందని, ఆర్.ఓ. ప్లాంట్లు ఏర్పాటుచేసి శుద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నామని తెలిపారు.అనంతరం చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు నిర్మించుకున్న ఇంటిని జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...చెన్నూరు నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పుడు మరో 2 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, అర్హత గల ప్రతి ఒక్కరికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో పెంకుటిల్లు లేకుండా ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండే విధంగా ప్రభుత్వం అర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, పెంకుటిల్లు గల అర్జీదారులు చేసుకున్న దరఖాస్తును మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పరిశీలించి ఫోటోలు తీసుకుని అర్హత ప్రమాణాలు పరిశీలించి ఇల్లు కేటాయించాలని తెలిపారు.రాష్ట్రంలో ఇసుక మాఫియా అరికట్టడంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు లలోనె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ముందుగా కల్లూరు మండలం చిన్నకోరుకొండ గ్రామంలో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న చిన్నకోరుకొండి - కిష్టారం మరియు వైరా - నెమలి రహదారులు మధ్య ఉన్న లింక్ రోడ్ కు, తర్వాత రూ. 6కోట్ల 30లక్షల వ్యయంతో లోకవరం పెనుబల్లి రహదారి పై హైలెవల్ బ్రిడ్జి పనులకు ఆనతరం నగరాభివృద్ధి లో భాగంగా కల్లూరు ప్రధాన రహదారి లో రూ.93 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు, అలాగే తిరువూరు ఎక్స్ రోడ్ కల్లూరు జంక్షన్ వద్ద రూ.8కోట్ల 60 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం నుండి అశ్వరావు పేట జాతీయ రహదారి జంక్షన్ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తోందన్నారు. ప్రజలు అందించిన ఆశీస్సులు, దీవెనల వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా, చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల ఇంటి ముంగిటకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా పాలన కొనసాగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హత కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గతంలో పేదలకు అందని సన్న బియ్యాన్ని ఇప్పుడు రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వని పరిస్థితిని మార్చి అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. పేదల చిరకాల స్వప్నమైన సొంత ఇంటిని సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి సుమారు 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని, అనంతరం కూడా దశలవారీగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతుల ఖాతాల్లో తొలి విడతగా రూ.6 వేల చొప్పున టిగ్..టిగ్ అనె మెసేజ్ ద్వారా జమ అవుతున్నాయని, రెండు మూడు రోజుల్లో పూర్తిగా అందరికీ జమ అవుతాయని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సన్న ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహకం అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. తాను కల్లూరు మండలంలో పుట్టి పెరిగిన వ్యక్తినని, పాలేరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ సత్తుపల్లి నియోజకవర్గం కూడా తన సొంత ప్రాంతమేనని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని, ఇప్పటికే సుమారు రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ రూ.15 కోట్ల పనులతోనే అభివృద్ధి ఆగిపోదని, కొత్త మున్సిపాలిటీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. పేదల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి పర్యటన: కేటీఆర్ కాన్వాయ్‌ను అడ్డుకున్న పోలీసులు

దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆదివారం మధ్యాహ్నం కేటీఆర్ తన పర్యటనలో భాగంగా భారీ సంఖ్యలో వాహనాలతో కూడిన కాన్వాయ్‌తో కన్నెపల్లికి బయలుదేరారు. అయితే, ఇంత పెద్ద కాన్వాయ్‌కు అనుమతి లేదని పోలీసులు పెంబర్తి వద్ద వాహనాలను నిలిపివేశారు. దీనిపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో కేటీఆర్ జోక్యం చేసుకుని, తన కాన్వాయ్‌లోని అన్ని వాహనాలను అనుమతించాల్సిందేనని పట్టుబట్టారు. కాన్వాయ్‌ను నిలిపివేయడంపై ఆయన పోలీసు అధికారులతో మాట్లాడారు. కొద్దిసేపటి చర్చల తర్వాత పోలీసులు వెనక్కి తగ్గడంతో, కేటీఆర్ కాన్వాయ్ యథావిధిగా కన్నెపల్లి పంప్‌హౌస్ వైపు తన పర్యటనను కొనసాగించింది.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల దంపతులకు మంత్రి జూపల్లి కృష్ణారావు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కులం, మతం, వర్గం, రాజకీయ అనుబంధం చూడకుండా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తున్నామని చెప్పారు.ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు శాశ్వత గృహ భద్రత కల్పిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హనుమంతు నాయక్ కుడికిల్ల సర్పంచ్ రఘుపతిరావు, తొమ్మిదవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మతిన్, కృష్ణ, మస్తాన్, అహ్మద్, జంబులు, షాకీర్,అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల వైపు ప్రజల అడుగులు..

జగిత్యాల జిల్లాలోనే 13 ప్రభుత్వ పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యాయి. గ్రామ పంచాయతీ పాలకవర్గాలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రైవేట్ పాఠశాలల బస్సులు గ్రామాల్లోకి రాకుండా అడ్డుకునే స్థాయిలో ప్రజలు ముందుకొస్తున్నారు. సర్కారీ బడుల అభివృద్ధికి గ్రామస్థులు స్వచ్ఛందంగా సహకరిస్తూ విద్యా విప్లవానికి శ్రీకారం చుడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పునరుద్ధరణకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండటంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై పెరుగుతున్న విశ్వాసం తెలంగాణలో విద్యా రంగానికి కొత్త ఊపునిస్తూ, సర్కారు బడుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోంది.

## తెలంగాణలో పెన్షన్ల స్కామ్‌కు చెక్..

మరింత దారుణమైన విషయం ఏమిటంటే.. కొన్నేళ్ల క్రితం మరణించిన లబ్ధిదారుల పేర్లను జాబితా నుంచి తొలగించకుండా, వారి స్థానంలో కొందరు అక్రమార్కులు అధికారుల కళ్లుగప్పి నెలనెలా డబ్బులు డ్రా చేస్తున్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. ఈ భారీ అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికతను ఆయుధంగా ప్రయోగించింది. లబ్ధిదారులు జీవించి ఉన్నారో లేదో నిర్ధారించే 'లైఫ్ అథెంటికేషన్' ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా తప్పనిసరి చేయడంతో దొంగ పెన్షన్ల దందా బట్టబయలైంది. ఈ డిజిటల్ వెరిఫికేషన్ ద్వారా మరణించిన వారి వివరాలు, ఇతర అనర్హుల సమాచారం స్పష్టంగా వెల్లడైంది. దీంతో తక్షణమే స్పందించిన ఉన్నతాధికారులు, గుర్తించిన లక్ష మంది అనర్హుల పేర్లను లబ్ధిదారుల జాబితా నుంచి శాశ్వతంగా తొలగించాలని తుది నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రక్షాళనతో ప్రభుత్వ ఖజానాకు ప్రతి నెలా వృథాగా పోతున్న కోట్ల రూపాయల ప్రజాధనం ఆదా కానుంది. అయితే, అనర్హుల తొలగింపు ద్వారా మిగిలే నిధులను నిజమైన లబ్ధిదారులకే అందించాలని ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 2 లక్షల మంది అర్హులకు పెన్షన్లు మంజూరు చేసేందుకు ప్రక్రియ కొనసాగుతుండగా, దానికి అదనంగా తాజాగా గుర్తించిన లక్ష మంది అనర్హుల స్థానంలో మరో లక్ష మంది కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. దీంతో రాష్ట్రంలో మొత్తం 3 లక్షల మంది నిరుపేదలకు కొత్తగా ఆర్థిక భద్రత లభించనుంది. ఇందుకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులు, నిధుల సర్దుబాటుపై రాష్ట్ర ఆర్థిక శాఖ ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు, ఎయిడ్స్ బాధితులు, దివ్యాంగుల్లో సరికొత్త ఆశలు చిగురించాయి. ప్రస్తుతం గ్రామ, వార్డు స్థాయిల్లో అర్హులను గుర్తించే సర్వే ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. అర్హుల వడపోత ప్రక్రియ తుది దశకు చేరుకుందని, త్వరలోనే లబ్ధిదారుల తుది జాబితాను అధికారికంగా విడుదల చేసి, కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సచివాలయ ఉన్నత వర్గాలు వెల్లడించాయి.

## ప్రతి 12 ఏళ్లకోసారి శివలింగంపై పిడుగు పడుతుంది..

మన దేశంలో ఎన్నో పురాతన దేవాలయాలు తమ చరిత్ర, ఆధ్యాత్మికత, రహస్యాలతో భక్తులను, పరిశోధకులను ఆశ్చర్యపరుస్తుంటాయి. అలాంటి అద్భుత క్షేత్రాల్లో ఒకటి హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం కుల్లు జిల్లాలో ఎత్తైన పర్వత శిఖరంపై వెలసిన 'బిజ్లీ మహాదేవ ఆలయం'. 'దేవభూమి'గా ప్రసిద్ధి చెందిన హిమాచల్‌లోని ఈ శివాలయం ప్రకృతి సోయగాలతో పాటు ఒక ఆశ్చర్యకరమైన విశేషం వల్ల ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.ప్రతి 12 ఏళ్లకు ఒకసారి శివలింగాన్ని తాకే పిడుగు స్థానిక విశ్వాసాల ప్రకారం, సుమారు ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి భారీ పిడుగు నేరుగా ఆలయంలోని శివలింగంపై పడుతుంది. ఆ పిడుగుపాటు తీవ్రతకు గర్భగుడిలో ప్రతిష్ఠించిన శివలింగం అనేక ముక్కలుగా విరిగిపోతుంది. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే... అంతటి శక్తివంతమైన పిడుగుపాటు జరిగినా ఆలయ నిర్మాణానికి మాత్రం ఎలాంటి నష్టం జరగదని భక్తులు చెబుతారు. భక్తుల నమ్మకం ఇదే... ఈ అద్భుతం వెనుక స్థానికులు ఒక బలమైన విశ్వాసాన్ని కలిగి ఉన్నారు. గ్రామ ప్రజలను, పరిసర ప్రాంతాలను పిడుగుపాటు నుంచి కాపాడేందుకు పరమశివుడే ఆ మెరుపు శక్తిని తనపైకి స్వీకరిస్తాడని వారు నమ్ముతారు. అందుకే ఈ ఆలయాన్ని 'బిజ్లీ మహాదేవ్' (పిడుగు మహాదేవుడు)గా పూజిస్తారు.

# అమెరికాను ఆయుధాలతో కాదు. దౌత్యంతో ఎదుర్కొన్న ఇరాన్!

వ్యాసకర్త. గంపల శివకుమార్.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి జూలై 05:

అమెరికా--ఇరాన్ ఉద్రిక్తతలు ప్రపంచ రాజకీయాల్లో ఎప్పటికప్పుడు కీలక చర్చకు దారితీస్తున్నాయి. సైనికంగా అమెరికా ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశమైనప్పటికీ, ఇరాన్ మాత్రం కేవలం యుద్ధభూమిలోనే కాకుండా దౌత్యపరంగా (కూడా అగ్రరాజ్యాన్ని ఎదుర్కొనే వ్యూహాన్ని అమలు చేసింది. ప్రత్యక్ష యుద్ధానికి బదులుగా అంతర్జాతీయ వేదికలు, ప్రాంతీయ మిత్రదేశాలు, ప్రపంచ శక్తుల మద్దతును వినియోగించుకోవడం ద్వారా తనపై ఒత్తిడిని తగ్గించే ప్రయత్నం చేసింది.



**దౌత్యమే ప్రధాన ఆయుధం**

ఇరాన్ తొలుత ప్రపంచ దేశాలకు తాము యుద్ధాన్ని కోరుకోవడం లేదని, తమ భద్రత కోసం మాత్రమే చర్యలు తీసుకుంటున్నామని వివరించింది. దీంతో అమెరికాపై అంతర్జాతీయ ఒత్తిడి పెంచే ప్రయత్నం చేసింది.

**ఐక్యరాజ్యసమితి వేదిక వినియోగం**

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, అంతర్జాతీయ న్యాయ వేదికల ద్వారా అమెరికా చర్యలు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని ఇరాన్ వాదించింది. దీనివల్ల ప్రపంచ దేశాల దృష్టిని తనవైపు తిప్పుకుంది.

**మిత్రదేశాల మద్దతు**

ఇరాన్ తన వ్యూహంలో భాగంగా రష్యా, చైనా వంటి దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేసింది. అలాగే మధ్యప్రాచ్యంలోని పలు దేశాలతో చర్చలు జరిపి ప్రాంతీయ మద్దతును కూడగట్టేందుకు కృషి చేసింది.

**ఆర్థిక ఆంక్షలను అవకాశంగా మార్చే ప్రయత్నం**

అమెరికా విధించిన ఆంక్షల కారణంగా ఇబ్బందులు ఎదురైనా, ప్రత్యామ్నాయ వాణిజ్య మార్గాలు, స్థానిక ఉత్పత్తుల ప్రోత్సాహం, చైనా--రష్యా వంటి దేశాలతో వాణిజ్యాన్ని పెంచడం ద్వారా ఒత్తిడిని తగ్గించే ప్రయత్నం చేసింది.

**ప్రపంచ అభిప్రాయాన్ని ప్రభావితం చేసే వ్యూహం**

అంతర్జాతీయ మీడియా, విదేశాంగ ప్రకటనల ద్వారా అమెరికా చర్యలను విమర్శిస్తూ, తాము సంయమనంతో వ్యవహరిస్తున్నామని ప్రపంచానికి తెలియజేయడానికి ఇరాన్ ప్రయత్నించింది.


**సైనిక శక్తికంటే దౌత్యమే ప్రభావవంతమా?**

విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, అమెరికాతో ప్రత్యక్ష యుద్ధంలో సైనికంగా సమానంగా నిలవడం ఇరాన్‌కు కష్టమే. అయితే దౌత్యం, అంతర్జాతీయ చట్టాలు, మిత్రదేశాల సహకారం, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవడం ద్వారా అమెరికాపై రాజకీయ ఒత్తిడిని పెంచడంలో ఇరాన్ కొంత మేర విజయవంతమైన వ్యూహాన్ని అనుసరించింది.

ఆధునిక ప్రపంచంలో యుద్ధాలు కేవలం ఆయుధాలతోనే గెలవబడవు. దౌత్య నైపుణ్యం, అంతర్జాతీయ మద్దతు, ఆర్థిక వ్యూహాలు, ప్రజాభిప్రాయం కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అమెరికా వంటి అగ్రరాజ్యాన్ని ఇరాన్ నేరుగా సైనిక బలంతో కాకుండా, దౌత్యపరమైన వ్యూహాలతో సవాలు చేయడం ప్రపంచ రాజకీయాల్లో ఒక ముఖ్యమైన

**అధ్యయన అంశంగా మారింది.** అయితే ఈ వ్యూహం అన్ని లక్ష్యాల్లో పూర్తిగా విజయవంతమైందని చెప్పలేం; ఇది సైనిక, ఆర్థిక, దౌత్య రంగాల్లో జరిగిన పరిణామాల సమ్మేళనంగా చూడాల్సిన అంశం.

# కాంగ్రెస్ పార్టీతోనే బీసీ లకు న్యాయం



మునగాల - ప్రతినిధి, జూలై 5, తెలంగాణ పత్రిక

కాంగ్రెస్ పార్టీతోనే బీసీ లకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు అశోక్ అన్నారు. నూతన మునగాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటయ్య ని ఆదివారం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం బీసీలకు న్యాయం చేయడం జరిగినదన్నారు. కాసర్లకోటయ్య ని మండల అధ్యక్షుడుగా నియమించి బీసీ సామాజిక వర్గాన్ని బలోపేతం చేసిన నీటిపారుదల శాఖ, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు పద్మావతి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునగల మండల కిసాన్ సెల్లు అధ్యక్షులు నర శ్రీపాల్ రెడ్డి. కోదాడ నియోజకవర్గ కిసాన్ సెల్ అధ్యక్షులు మాతంగి బసవయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ ఆత్మీయ కిరణ్

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 5 తెలంగాణ పత్రిక

వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఆత్మకిరణం కిలారు కిరణ్ బిఆర్ఎస్ నాయకులు ఆయన ఆదివారం తెలంగాణ పత్రికతో మాట్లాడారు. మదన్ మరణం తర్వాత ఏడాదికాలంగా వైరా బిఆర్ఎస్ రాజకీయాల్లో సబ్దత అలుముకుంది. పార్టీ అధిష్టానం మదన్ లాల్ స్థానంలో ఆయన సతీమణి మంజులాని రాజకీయాల్లోకి తీసుకువచ్చి వైరా నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జ్ పదవిని ఇచ్చి రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో నిలబెట్టాలని అనుకున్నప్పటికీ, ఆ పదవి కోసం చాలామంది గిరిజన నేతలు పోటీ పడటంతో అధిష్టానం ఇన్చార్జి పదవిని పెండింగ్లో పెట్టారు. ఈ క్రమంలో గిరిజన నేతల్లో పోటీని గమనించి ఆర్జీవి కృష్ణకి ఆ పదవుని ఇవ్వటం జరిగింది. ఈ క్రమంలో మదన్ లాల్ కూతురు విద్యావంతురాలైన బానోతు మనిషా లక్ష్మిని కిలారు కిరణ్ ఒతెరమీదకు తెచ్చారు. వాక్చాతుర్యం, అందర్నీ కలుపుకుపోయే చొరవ, తండ్రి ఆలోచనలు కలిగి డైనమిక్ గా ఉండటంతో ఆమె రాజకీయంగా రాణిస్తుందని కిరణ్ భావించారు. ఆమెను బిఆర్ఎస్ పార్టీ అధిష్టానానికి పరిచయం చేశారు. రాబోవు ఎన్నికల్లో పోటీ చేయటానికి పార్టీ టికెట్ మనీషా లక్ష్మికి ఇవ్వాలని కోరారు. అందుకు ప్రధాన నాయకుడి నుంచి హామీ లభించినట్టు తెలిసింది. వైరా నియోజకవర్గ ప్రజలను పరిచయం చేస్తూ ప్రతిరోజు రెండు మూడు గ్రామాలు విజిట్ చేస్తున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే మదన్ లాల్ గెలుపు కోసం ఆయన ఉన్నతి కోసం తపించిన కిలారు కిరణ్ మదన్ లాల్ మరణం తర్వాత చెల్లించి పోయారు. వారసురాలిగా కూతురిని రాజకీయాల్లో నిలిపి టికెట్ తెప్పించుకొని తండ్రి స్థానంలో మనిషా లక్ష్మిని ఎమ్మెల్యేగా చూడాలని కిరణ్ ఆకాంక్షగా చెబుతారు. మదన్ లాల్ తో తనకున్న అనుబంధాలను పంచుకున్నారు. తాను నెదర్లాండ్లో సైన్స్ టెక్నాలజీ ఇంజనీరింగ్ గా పనిచేసిన, లక్షల ఆదాయాన్ని వదులుకొని తన సొంత ఊరైన ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం అమ్మపాలెం గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఇండియాకు వచ్చినట్టు చెప్పారు. మదన్ లాల్ ఫ్యామిలీ ఫ్రెండ్ గా ఉన్నానని తెలిపారు. ఇండియాకు వచ్చిన తర్వాత ఆయనతో స్నేహం మొదలైందని స్నేహానికి ప్రాణమిచ్చే మనిషి అన్నారు. ఆయనతో రాజకీయంగా పనిచేశానని, తన గ్రామం మెజార్టీ ఒకవైపు ఉన్నా, నేనొక్కడినే ఒకవైపు ఉండి గెలుపు కోసం కృషి చేశానని తెలిపారు సైన్స్ కంప్యూటర్ చేసిన కిలారు కిరణ్ లక్షల ఆదాయం సంపాదించే అవకాశం ఉన్నప్పటికీ నెదర్లాండ్లో ఉద్యోగం వదిలిపెట్టి గ్రామానికి సేవ చేయాలనే దృక్పథంతో ఇండియాకు రావటం అభినందనీయమని గ్రామస్తులంటున్నారు. కిరణ్ తండ్రి కిలారు సీతారామయ్య సిపిఎం ఓల్డ్ టైమర్ గా పనిచేశారు అభ్యుదయ భావాలు కలిగినటువంటి కుటుంబంలో పుట్టిన కిరణ్ అదే భావాలను పునికిపుచ్చుకొని గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతున్నారు. గడిచిన స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి పది వార్డులకు గాను ఐదు వార్డులు తన అనుచరులను గెలిపించుకొని సర్పంచ్ పదవిని స్వల్ప తేడాతో కోల్పోయారు. అమ్మపాలెం గ్రామంలో బలమైన సామాజిక వర్గంగా ప్రజాధరణ కలిగిన నాయకుడిగా ఉన్న ఆయన మదన్ లాల్ కూతురు మనీషా లక్ష్మి ని ఎమ్మెల్యేగా చేయటమే తన లక్ష్యంగా చెప్పారు.



# కర్నాటి అవినాష్ రెడ్డి బలవన్మరణం

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 5 తెలంగాణ పత్రిక



వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ ఐదో వార్డుకు చెందిన కర్నాటి అవినాష్ రెడ్డి (42) ఆదివారం ఇంట్లో ఉరేసుకొని బల్వన్ మరణానికి పాల్పడ్డాడు. మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఆయన వైరా మున్సిపాలిటీలో ఎలక్ట్రీషన్ వర్కర్ గా పనిచేస్తున్నాడు భార్యను వదిలిపెట్టి ఇంద్రమ్మ కాలనీలో నివసిస్తున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఉరేసుకొని మరణించడం పట్టణంలో చర్చనీవసమైంది. అవినాష్ రెడ్డి మరణ వార్త తెలుసుకున్న భార్య, కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తమ ఇంటికి తరలించి దాన సంస్కారాలు నిర్వహించారు. మరణానికి కారణాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న వైరా ఎస్సై పుష్పాల రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అగ్రంపహాడ్ సమ్మక్క

-సారలమ్మ జాతర పూజారి సాంబశివరావు మృతి

ఆత్మకూరు, జూలై 5: (తెలంగాణ పత్రిక) :



ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క--సారలమ్మ జాతర ప్రధాన పూజారి గుల్లపెల్లి సాంబశివరావు (65) ఆదివారం అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అగ్రంపహాడ్ సమ్మక్క--సారలమ్మ జాతరలో అత్యంత పవిత్రంగా భావించే పసుపు--కుంకుమను గద్దెలపైకి చేర్చే ప్రధాన ఘట్టాన్ని సాంబశివరావు ఎన్నో ఏళ్లుగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేవారు. జాతరను విజయవంతంగా నిర్వహించడంలో ఆయన కీలక పాత్ర పోషించేవారు. ఆయన మృతి పట్ల సహచర పూజారులు, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సాంబశివరావు మృతి జాతరకు, భక్తులకు తీరని లోటని వారు పేర్కొన్నారు.

# కామారెడ్డిలో కాంగ్రెస్‌లోకి భారీగా యువకులచేరికలు

కామారెడ్డి, జులై 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బీఆర్ఎస్, బీజేపీ నుంచి 70 మంది యువకులకు కాంగ్రెస్ కండువా కప్పిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి పట్టణంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు యువ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి బాణాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో 40 మంది, బీజేపీ నుంచి వంశి యాదవ్, భాను యాదవ్ ఆధ్వర్యంలో 30 మంది యువకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శివకుమార్, నిఖిల్, సాయిరాజ్, నీరజ్, విష్ణు, కన్నా, సాయి, లక్ష్మణ్, శ్రీశాంత్, అనురాగ్, అబ్బు, రామ్ యాదవ్, నిక్కి రాయి, కౌశిక్, ప్రభాస్, ప్రశాంత్, కళ్యాణ్, సతీష్, గణేష్, పండు, శ్రీ సాయి, నందు, రాము, భాను తదితరులు సహా మొత్తం 70 మంది యువకులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమానికి అనేక ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వం పనితీరును చూసి యువత స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు తగిన విధంగా పాలన సాగలేదని, అనేక వర్గాల ప్రజలు నిరాశకు గురయ్యారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చి తెలంగాణను వెనక్కి నెట్టారని ఆరోపించారు. అదే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల అసలు సమస్యలైన నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల ఇబ్బందులను పక్కనపెట్టి ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. ముఖ్యంగా యువతను మతాలు, కులాల పేరుతో రెచ్చగొట్టి వారి శక్తిని, భవిష్యత్తును దారి మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. దేశ యువతకు అవసరమైన ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, విద్యా అవకాశాలపై దృష్టి పెట్టాల్సిన కేంద్ర ప్రభుత్వం విభజన రాజకీయాలను ప్రోత్సహించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని అభివృద్ధి, సామాజిక న్యాయం, లౌకిక విలువల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని షబ్బీర్ అలీ తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి యువకుడికి సముచిత గుర్తింపు లభిస్తుందని, ప్రజాసేవలో వారికి తగిన అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన నాయకులు మహమ్మద్ ఇలియాస్, కామారెడ్డి మండల అధ్యక్షులు రాజా గౌడ్, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్, ఇప్ప శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు హనుమాన్ల, రామ్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు భూమని బాలరాజ్, రెడ్డి నాయక్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిసి చలో భువనగిరి

-రాజ్యాధికార సమరభేరి సభకు కామారెడ్డి జిల్లా నుండి భారీ తరలింపు

కామారెడ్డి ,జూలై 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భువనగిరిలో జరిగిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజ్యాధికార సమరభేరి సభకు కామారెడ్డి జిల్లా నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల నుండి వందలాది మంది కార్యకర్తలు భారీ వాహనాలతో బయలుదేరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తహర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సబ్బిడి రమేష్, ఉపాధ్యక్షులు రాజు, ఓబీసీ సెల్ అధ్యక్షులు సంగమేశ్వర్, ఎల్లారెడ్డి ఇంచార్జ్ హన్మాండ్లు, తుకారం, భాగయ్య, జుక్కల్ ఇంచార్జీ ఈశ్వర్ మరియు ఇతర మండల అధ్యక్షులు, నాయకులు మాట్లాడుతూ బిసిలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ఈ సభ నిర్వహిస్తున్నాం. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి మూడూ బిసిలను మోసం చేశాయి. ఇక బిసి ముఖ్యమంత్రిని తెలంగాణలో చూడాలంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీనే ప్రత్యామ్నాయంఅని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేశారని, భువనగిరి సభ చరిత్రాత్మక సభగా నిలుస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

-జిల్లా కలెక్టర్ అంకిత్.




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 5

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# తెలంగాణ సామాజిక సమస్యల పరిష్కారానికే టాస్క్ ఏర్పాటు

-మేధావులు మౌనం విడనాడాలి
-టాస్క్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు శ్రీనివాస్

కామారెడ్డి , జులై 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం (టాస్క్) కామారెడ్డి జిల్లా సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన టాస్క్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎర్రోజు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ, సమాజాన్ని చైతన్యవంత చేయడం కోసమే సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలను త్వరలోనే అధ్యయనం చేసి ఆ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తామని అన్నారు.తెలంగాణ కోసం అసలు బాసిన అమరుల ఆశయాలు,ఆకాంక్షలను సాధించడమే ధ్యేయంగా ముందుకు కదులుతామని అన్నారు.మేధావుల మౌనం దేశానికే ప్రమాదకరమని ప్రశ్నించే తత్వాన్ని ప్రతి ఒక్కరిలో పెంపొందించాల్సిన అవసరం ఉందని త్యాగాల పునాదుల మీదనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని సమగ్ర అభివృద్ధి తెలంగాణ లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆ లక్ష్య సాధన దిశగా టాస్క్ పనిచేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు ప్రకాష్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్,డాక్టర్ బాలు,పర్ష వెంకటరమణ,నరేందర్ గౌడ్,జలిగామ శ్రీకాంత్,కరుణాకర్ రావు, కిరణ్ కుమార్,కొంక దేవేందర్,ఎర్రం చంద్రశేఖర్,ప్రమోద్ లు పాల్గొన్నారు.

# హలో ఆదివాసీ-చలో ఇందిరా పార్క్

ఎస్టి జాబితా నుండి లంబాడిలను తొలగించేందుకు కమిషన్ నియమించాలి - తుడుం దెబ్బ

కొత్తగూడ మండల ప్రతినిధి:- జూలై 07 .(తెలంగాణ పత్రిక):-





మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్ కుమార్ అధ్యక్షత తుడుం దెబ్బ నాయకులు సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము పాల్గొని మాట్లాడుతూ.. జూలై 9వ తారీఖు గురువారం రోజున, హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలనీ, ఆ కార్యక్రమనికి ఉమ్మడి కొత్తగూడ, గంగారం మండలాల నుండి ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. లంబాడిలను ఇస్తి జాబితా నుండి తొలగించాలని, దాని కోసం వెంటనే కమిషన్ వేయాలని, రాష్ట్రంలో ఆదివాసీలు సాగు చేస్తున్న 8 లక్షల ఎకరాల పోడు భూములకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం - 2006 ప్రకారం వెంటనే హక్కు పత్రాలు జారీ చేయాలని అన్నారు. 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో 1/70, ాు=, పేసా చట్టం -1996, చట్టాలను అమలు చేస్తూ.. గిరిజనేతరులు అక్రమంగా ఆక్రమించిన ఆదివాసీల భూములను తిరిగి ఆదివాసీలకు ఇవ్వాలని, ఆదిలాబాద్ జిల్లా మావల మండలం కుమ్రం భీం కాలని సర్వే నెంబర్ 72/72, 72/23 (22 ఎకరాల)ప్రభుత్వ భూమిలో గత 20 సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఆదివాసీలకు ఇంటి స్థలాలకు పట్టాలు, నీళ్లు, కరెంటు, విద్య, వైద్యం, రోడ్డు సౌకర్యాలు కల్పించాలని, జీవో నెంబర్ 03 స్థానం లో కొత్త జీవో తీసుకువచ్చి చట్టం చేయాలని, ఆదివాసీ నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ప్రత్యేక ఏజెన్సీ డిఎస్సి వేయాలని, అదే విధంగా అన్ని ఐటీడీఏ ల పరిధిలో బ్యాక్ లాక్ పోస్టులను ఆదివాసీ యువతీ యువకులతో భర్తీ చేయాలని, ఐటీడీఏ పరిధిలో 29 ప్రభుత్వ శాఖలను పునరుద్దరణ చేయాలని, కోనేరు రంగారావు కమిటీ సిపారసులను అమలు చేయాలని, ఆదివాసీలకు ప్రత్యేక మతం కోడ్ (రిలీజియాన్) కాలం ఏర్పాటు చేయాలని, ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండల కేంద్రంలో సర్వే నెంబర్ 209 ప్రభుత్వ భూమిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వశీ ఆదివాసీల తీగల ప్రజలకు ఇంటి స్థలాలకు కేటాయించి పట్టాలు, నీళ్ల,కరెంట్, విద్య, వైద్యం, రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు సువర్ణ పాక వెంకటరత్నం, కొత్తగూడ మండల తుడుం దెబ్బ అధ్యక్షుడు పూనెం సందీప్ కుమార్, తుడుం దెబ్బ కొత్తగూడ మండల ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య పాల్గొన్నారు.

# బేబీ పేట వారసంత లో వ్యాపారులకు సౌకర్యాలు మెరుగుపరచండి

కామారెడ్డి ,జూలై 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా మండల్ బిబిపేట్ లో వీక్లీన్ మార్కెట్ వద్ద సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కూరగాయల వ్యాపారులు రైతులు గ్రామస్తులు కోరుతున్నారు.వర్షాకాలం ఉన్నందున మరమ్మతులు చేయించి రైతులకు వ్యాపారస్తులకు ప్రజలకు కింద వాటర్ ఘోరంగా రావడం వల్ల ఎండాకాలం దుమ్ము ప్రభావం వల్ల ప్రత్యేకించి నిధులు వీక్లీ మార్కెట్ వద్ద మరమ్మతులు చేయాలని కొరివి నర్సింలు మాజీ ఎంపీటీసీ భర్త అయిన మార్కెట్ చైర్మన్ గా ఉపాధ్యక్షులు రమేష్ గత కాలంలో నుండి ఎన్ని సార్లు చెప్పినా మరమ్మతులు చేయకపోవడంతో ఇలాగే చేసుకుంటూ పోతే మేము కట్టే టిక్కకు మేమే ఇలా మడుగలు వేసుకుంటూ పందులు రాకుండా కుక్కలు రాకుండా భద్రపరచడానికి ఇలాంటి ఎవ్వరికి వాళ్ళకి షాపులు ఉండాలని ఆయన కోరడం కామారెడ్డి లాగా బిక్కు మండలం వీక్లీ మార్కెట్ లో ఇలాంటి ప్రతి మండలంలో తాలూకాలో ఇలా ఉండడం వల్ల వర్షానికి పడ్డ నీళ్లతో వ్యాపారస్తులకు రైతులు పండించిన పంటలు తీసుకువచ్చి ఎవరి షాపులో వాళ్లే పెట్టుకొని ఎలాంటి దుమ్ము బుర్ద నీళ్లు రాకుండా ఫ్రెష్ గా కూరగాయలు అన్ని రకాల అల్లం ఎల్లిగడ్డ ఉల్లిగడ్డ ప్రతి ఒక్కటి తో ప్రతిరోజు మరియు సండే స్పెషల్ పెద్ద మొత్తంలో బిక్కనూర్ దోమకొండ కామారెడ్డి దుబ్బాక రామంపేట్ ఇక్కడి నుండి రైతులు వ్యాపారస్తులు రావడం జరుగుతుంది . బిబిపేటలో ఇంత పెద్ద మార్కెట్ ఉన్నందుకు ఎన్ని ఇన్ని మండలాల నుండి తాలూకాలో నుండి బిబిపేట మండలంకు రావడంతో బిబిపేట మాల్మూరు ప్రాంతమైన ఇక్కడికి ఎన్నో వ్యాపారస్తులు ప్రతి ఒక్క వ్యాపారస్తులు ఇక్కడికి వచ్చి ఇస్సానగర్ ఉప్పరపల్లి తుజాల్పూర్ యాడారం మల్కాపూర్ జనగామ ఈ గ్రామాల నుండి కూడా వచ్చి వ్యాపారస్తులు రైతులు కు ఇబ్బంది కలుగుతుందని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న సంబంధిత అధికారులు ఇప్పటికీ చర్ల తీసుకుంట లేరని ఆలు ఆందోళన చెందుతున్నారు ఇట్లు మార్కెట్ చైర్మన్ కొరివి నర్సింలు మాట్లాడుతూ ఇప్పటికైనా వర్షాకాలం ఉన్నందున వెంటనే నిర్లక్ష్యం చేయకుండా రైతులను కాపాడే బాధ్యత అధికారులే చర్యలు తీసుకోవాలని లేనిచో గ్రామపంచాయతీ లో వేలంపాట వెయ్యనీయమని ఆయన ఆయన మాట్లాడుతూ ఆదాయం ఉంది కాబట్టే అడుగుతున్నాము నాలుగు లక్షల పైచిలుకు టై బజార్ పోయినందున మేము మా నుంచి వసూలు అవుతున్నాయి కావున ఇంకా కావాలంటే కూడా ఇవన్నీ నిధులు చేసిన తర్వాత కూడా రైతులకు వ్యాపారస్తులకు మరి వచ్చే కస్టమర్లకు ఫ్రెష్ గా అన్ని రకముల కూరగాయలు ఉల్లిగడ్డ చింతపండు ఎండుమిరపకాయలు వంకాయలు ఇవన్నీ ప్రతి ఒక్కటి రైతుల వద్ద గాని ఆయన చెప్పడం జరిగింది సంబంధిత అధికారులు వెంటనే చర్య తీసుకోకపోతే వేలం పాఠం గ్రామపంచాయతీ వద్ద నిలిపివేస్తామని ఎవరు కూడా రూపాయి ఆశించకుండా రైతులమే వ్యాపారస్తులమే అందరం కలిసి ఇలాంటి షాపులు పెట్టి కూరగాయలు అమ్ముకుంటున్నామని తెలిపారు అధికారులు అని నాయకులు ఎమ్మెల్యే ఎంపీ నిధులు తీసుకొచ్చి గ్రామపంచాయతీ వెంటనే గ్రామపంచాయతీ పరిధిలో పరిధిలో ఉంటాది కావున అధికారులు తగిన చర్యలు తీసుకొని రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి.. ప్రభుత్వంపై విమర్శలతో ఎమ్మెల్యే పర్యటన



-పంచాయతీ భవనం ప్రారంభం, సమైక్య భవనాలు
-పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ
-రెండున్నరేళ్లు గడిచినా హామీలు నెరవేర్చని
కాంగ్రెస్: ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డిమండిపడ్డారు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 05 (తెలంగాణ పత్రిక):





వెల్దుర్తి మండల పరిధిలోని రామాయిపల్లి, ఉప్పులింగాపూర్ గ్రామాల్లో ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా రామాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం రామాయిపల్లి, ఉప్పులింగాపూర్ గ్రామాల్లో మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే సమైక్య భవనాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. వెల్దుర్తి మండలంలోని ఎనిమిది గ్రామాలకు మహిళా సమైక్య భవనాలు మంజూరుకాగా, ప్రతి గ్రామ పంచాయతీకి రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలకు ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రామాయి పల్లి గ్రామపంచాయతి పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూ.10 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి తెలిపారు. అనంతరం ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆమె భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అభివృద్ధి పనులను పక్కనపెట్టి ఇంకా గత ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. నర్సాపూర్ నియోజకవర్గానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన కొన్ని గ్రామీణ రహదారులు మినహా నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని, అవసరమైతే ఉద్యమాలకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, మహిళా సాధికారతకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్,రామయపల్లి సర్పంచ్ పావని మహేందర్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పడిగే నరసింహులు, అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు ఏపిఎం సుభాష్ గౌడ్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రమాద బాధితులకు అండగా నిలిచిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, జూలై 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాబిక్నూర్ టోల్ ప్లాజా వద్ద క్షణాల్లో స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలింపుకు సహకరించి షబ్బీర్ మానవత్వాన్ని చాటుకున్నారు.ం ప్రజా సేవ అంటే కేవలం సభలు, సమావేశాలకే పరిమితం కాదని, ఆపదలో ఉన్న వారికి వెంటనే అండగా నిలబడటమే నిజమైన సేవ అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరోసారి నిరూపించారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతున్న సమయంలో బిక్నూర్ టోల్ ప్లాజా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించిన షబ్బీర్ అలీ వెంటనే తన వాహనాన్ని ఆపించారు. ప్రమాదంలో గాయపడిన వారి వద్దకు స్వయంగా వెళ్లి వారి పరిస్థితిని తెలుసుకుని, ఆలస్యం చేయకుండా అంబులెన్స్‌ను సమకూర్చి అత్యవసర వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని స్వయంగా పర్యవేక్షిస్తూ సమీప ఆసుపత్రికి తరలించే వరకు అక్కడే ఉండి అధికారులతో, వైద్య సిబ్బందితో సమన్వయం చేశారు. ప్రతి క్షణం విలువైనదని భావించి, బాధితుల ప్రాణాలను కాపాడేందుకు వేగంగా స్పందించిన ఆయన తీరును అక్కడ ఉన్న ప్రజలు అభినందించారు.

**ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ**

ప్రమాదంలో గాయపడిన వారికి సమయానికి వైద్యం అందితే ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చు. ఆపదలో ఉన్నవారిని చూసి వెళ్లిపోవడం కాదు, వారికి చేతనైన సహాయం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. మానవత్వం కంటే గొప్పది మరొకటి లేదు" అని అన్నారు. షబ్బీర్ అలీ చూపిన మానవత్వం, వెంటనే స్పందించిన తీరు స్థానికులను కదిలించింది. ప్రజాప్రతినిధి అంటే ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలిచే వ్యక్తి అని ఆయన మరోసారి తన ఆచరణతో నిరూపించారని పలువురు ప్రశంసించారు.

# కావ్వగూడ గ్రామంలో వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన, బోనాల జాతర

**-గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ ఈశ్వరయ్య ముదిరాజ్, ఉపసర్పంచ్ సత్యం ముదిరాజ్ ఆధ్వర్యంలో వేడుకలు**
**-భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించిన గ్రామ పెద్దలు, భక్తులు**

రాజేంద్రనగర్ ప్రతినిధి,జూలై 5: తెలంగాణ పత్రిక



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం కావ్వగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన (ఇనాగరేషన్) మరియు బోనాల జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ ఈశ్వరయ్య ముదిరాజ్, ఉపసర్పంచ్ సత్యం ముదిరాజ్ మరియు వార్డు సభ్యుల ప్రత్యేక పర్యవేక్షణలో ఈ ఉత్సవాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, గ్రామ రక్షణ కోసం, ప్రజల ఆయురారోగ్యాల కోసం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఘనంగా అమ్మవారి ఊరేగింపు ఉత్సవాల్లో భాగంగా గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు అందరూ కలిసి అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో, మంగళవాయిద్యాలు, పోతురాజుల నృత్యాల నడుమ గ్రామంలో ఘనంగా ఊరేగించారు. గ్రామ ఆడపడుచులు భక్తితో బోనాలను తలపైకెత్తుకుని ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు. హాజరైన ప్రముఖులు ఈ వేడుకల్లో గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మరియు గ్రామ సబ్బండ వర్గాల ప్రజలు (అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు) అందరూ ఏకమై, ఒక కుటుంబంలా కలిసి ఉత్సవాలను విజయవంతం చేశారు. నిత్య సేవకులు, నిర్వాహకులకు అభినందనలు ఆలయ నిర్మాణ పనుల్లో, నిత్య సేవా కార్యక్రమాల్లో అహర్నిశలూ శ్రమిస్తూ, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ముఖ్య భూమిక పోషించిన ఆలయ కమిటీ సభ్యులు, నిత్య సేవకులు: ఎమ్. రత్నం,ఎమ్. కృష్ణ ఎమ్. రఘు,కే. పోచయ్య,ఎమ్. జంగయ్య కే. మురళి,ఎమ్. సత్యం,పి. నరసింహ,కే. రాకేష్,ఎమ్. శ్రీనివాసులు, ఆలయ అర్చకులు, సేవకులందరినీ ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు భారీ ఎత్తున తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అమ్మ.. వన దుర్గమ్మ.. చల్లంగా చూడమ్మా

**-వన దుర్గమ్మను దర్శించి తరించిన రించిన భక్తజనం..**
**-తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు**
**-మంజీరాలోపుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు**
**-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం**

పాపన్నపేట, జూలై 05:(తెలంగాణ పత్రిక)



ఎటు చూసినా జనమే జనం.. అందరిలో భక్తి భావం.. ఆధ్యాత్మిక వాతావరణం ఆలయం చుట్టూ పచ్చని చెట్లు గల గల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతావరణం.. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయల భక్తులతో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు మరికొందరు భక్తులు తలానీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

# మంద కృష్ణ మాదిగ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**-ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 5




మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానపురం లక్ష్మణ్ ఆదివారం రోజు గంభీరావుపేట మండలానికి ముఖ్య అతిధిగా విచ్చేసి వారు మాట్లాడుతూ గో టు విలేజ్ 40 రోజులు విద్య ప్రాముఖ్యత కార్యక్రమం మాదిగ జాతిలో ఉన్న నీరక్షారాష్యత శాతన్ని తగ్గించి అందరూ చదువుకొని వర్గీకరణ ఫలాలు అందుకోవాలని కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపును విజయవంతం చేసుకొని జూలై 7 మంగళవారం రోజున ఎమ్మార్పిఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో పాటు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ప్రతి గ్రామంలో వైభవంగా జారుకుపుకోవాలని ఈ కార్యక్రమం కు ఎమ్మార్పీఎస్ కృష్ణ మాదిగ చేసిన ఉద్యమాలకు సహకరించిన వివిధ కుల సంఘాల పెద్దలను,నాయకులను,ప్రజా పతినిధులను, ముక్యంగా వికలాంగులను అందరిని ఆహ్వానించి అందరికి సమక్షంలో జెండా ఆవిష్కరించి కృష్ణ మాదిగ చేసిన ఉద్యమాల ధ్వార కేవలం మాదిగ సమాజానికి కాకుండా అందరి ఏ విధంగా మేలుజరిగిందో ఆరోగ్య శ్రీ, వికలాంగుల ,వితంతువుల, డయాల సిస్, ప్రతేక తెలంగాణ ఉద్యమానికి రెండు తెలు గు రాష్టాల మాదిగ ప్రజాల తో మద్దత్తు, ఎస్సీ ఎస్ టి చట్టానికి మరింత పటిష్టం గా మార్చడం, బి సి ఉద్యమానికి సంపూర్ణ మద్దత్తు తెలుపడం కార్యక్రమాలలో అయన సేవలు ఉన్నాయని 32 సంవత్సరాల నుండి కేవలం ఒక్క మాదిగ సామాజిక వర్గ పోరాటానికి పరిమితం కాకుండా సమాజంలో జరిగిన ప్రతి ఉద్యమానికి మద్దత్తు ఇస్తూ అన్యాయాలను ఎదురుకొంటూ సబ్బండా వర్గాలకు జనాభా ప్రకారం అన్ని రంగాలలో సామాజిక న్యాయం దక్కాల్సిందే అని చెప్పిన ఏకైక ఉద్యమ నాయకుడు మందకృష్ణ మాదిగ ఆయన చేసిన సేవలు మాదిగ సమాజం తో పాటు సబ్బండా వర్గాలకు అందినవి తెలుపుతూ జయంతి ఉత్సవాలలో అందరూ పాల్గొనాలనీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో గంభీరావుపేట ఎమ్మార్పిఎస్ మాజీ మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి, మాజీ ప్రధానకార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ, మాజీ ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్, శ్రీగాధ గ్రామశాఖ అధ్యక్షులు కత్తుల పెద్ద బాబు, దమ్మన్నపేట గ్రామశాఖ అధ్యక్షులు గుండెల్లి బాలరాజు, నాగంపేట్ గ్రామశాఖ అధ్యక్షులు పంగా బాలకృష్ణ,నాయకులు ఇరిగి పర్శరాములు, శనిగరపు శ్రీనివాస్, శనిగరపు చంద్రం, ఇరిగి బాబు, ఇరిగి దేవరాజు,శనిగరపు వెంకటేష్, బండమిది సతీష్, నర్మాల దేవరాజు తదితరులు పాల్గొన్నారు

# పేద విద్యార్థుల చదువులతో చెలగాటం ఆడుతున్న రేవంత్ సర్కార్

**-రూ.900 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి..!**
**-లేకపోతే విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్త పోరాటం తప్పదు!**
**-టీఎంహెచ్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ ఫైర్..!**




ఆళ్లపల్లి // తెలంగాణ పత్రిక ప్రతినిధి // జూలై 5



రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న రూ.900 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే పేద, దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోతుందని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్‌డీ) రాష్ట్ర అధ్యక్షుడు, దళితరత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఖమ్మం నగరంలో బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎనుగుల రాకేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఉచిత విద్య, విద్యార్థుల సంక్షేమం అంటూ గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ హామీలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు కళాశాలల్లో అవమానాలు ఎదుర్కొంటున్నారని, పరీక్షలు రాయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల చదువులపై ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో చదువులు మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి వస్తే అందుకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. వెంటనే రూ.900 కోట్ల బకాయిలను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి, ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాదిగ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండపల్లి మధు, పాలేరు ఇన్‌చార్జి శ్రీను, ఖమ్మం ఇన్‌చార్జి వెంకట్, సత్తుపల్లి ఇన్‌చార్జి నాగేశ్వరరావు, మధిర ఇన్‌చార్జి రవికుమార్, వైరా ఇన్‌చార్జి రాజేష్‌తో పాటు వివిధ విద్యార్థి, ప్రజా, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అల్కాపూర్ టౌన్‌షిప్‌లో 'హెర్‌స్పేస్' మహిళా ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 05 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మణికొండ పరిధిలోని నెక్నాంపూర్, అల్కాపూర్ టౌన్‌షిప్ (రోడ్ నెం. 24) లో నూతనంగా ఏర్పాటు చేసిన "హెర్‌స్పేస్ ఉమెన్స్ హెల్త్ ఫెర్టిలిటీ కేర్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాష్ గౌడ్ పాల్గొని హెర్‌స్పేస్ ఉమెన్స్ హెల్త్ ఫెర్టిలిటీ కేర్ క్లినిక్ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు.మహిళల ఆరోగ్యం, సంతానలేమి (ఫెర్టిలిటీ) సమస్యలకు మెరుగైన, అధునాతన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రముఖ గైనకాలజిస్ట్ మరియు ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్టులు డాక్టర్ కె. మాధవీ లత మరియు డాక్టర్ ఉమా మహేశ్వరి కాసిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వేణు గౌడ్, రామకృష్ణా, అశోక్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కోటగిరి పోతంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పి.కృష్ణ, ఉపాధ్యక్షుడుగా పి. సైదయ్య

కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 5.





ఉమ్మడి కోటగిరి పోతంగల్ మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పి.కృష్ణ (ఎ6 వెలుగు) అధ్యక్షుడిగా పుప్పల సైదయ్య (తెలంగాణ పత్రిక), ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రెస్ క్లబ్ సమావేశంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం పదవీకాలం ముగియడంతో పాత కార్యవర్గాన్ని రద్దుచేసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పుల్కంటి కృష్ణ కుమార్ (ఎ6 వెలుగు), ఉపాధ్యక్షుడిగా పుప్పల సైదయ్య ( తెలంగాణ పత్రిక), ప్రధాన కార్యదర్శిగా బి.సాయిలు (ప్రభ న్యూస్), కోశాధికారిగా గాయక్వాడ్ రాము (జనం సాక్షి), సహాయ కార్యదర్శిగా పి. పెంటయ్య (ఆంధ్ర ప్రభ), ముఖ్య సలహాదారుగా రాజు (అక్షర టుడే),బేగరి రాములు (పోరు న్యూస్),గౌరవ అధ్యక్షులుగా గోగినేని హన్మంత్ రావు ( జ్ఞాన తెలంగాణ), సాయిబాబా గౌడ్ ( భారతి డిజిటల్ న్యూస్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కాసుల శ్రీకాంత్(నవతెలంగాణ), ఎడ్డెడి.అనిల్ ( ప్రజావాణి),పబ్బ నవీన్ ( నమస్తే ఇందూరు వార్త)హైమద్ ( ఆజ్ కా తెలంగాణ ),వి.నరేష్ (సమయం), గంట్ల రాజు (మనతెలంగాణ) తదితరులు పాల్గొన్నారు.

# అద్వాన స్థితిలో ఈ సేవ కేంద్రం పట్టించుకోని అధికారులు



జగిత్యాల, జూలై 5 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని పార్కు ముందర ప్రభుత్వ అనుమతితో ఏర్పడిన ఈ సేవ కేంద్రం పూర్తిగా అద్వాన స్థితిలో తయారైంది. స్లాబ్ పేక్కులు ఉడిపోతు మెట్లు కూలిపోయి కార్యాలయం హాలులో ఉన్న ఫర్నిచర్ పూర్తిగా చెడిపోయ్ గోడలు పగిలిపోయ్ పరిసర ప్రాంతం అంత అపరిశు భ్రంగా తయారైంది. ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రముఖ న్యాయవాది జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి భార్గవ్ రామ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు జిల్లా మంత్రి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ తగిన ఏర్పాట్లు చెసి దరఖాస్తు దారులకు ఇబ్బందులు కల్గకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# వంగిన స్ట్రీట్ లైట్... ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు



ఇల్లంతకుంట జూలై 5 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం పొత్తూర్ బ్రిడ్జికి ఆనుకొని ఉన్న స్ట్రీట్ లైట్ స్తంభం ప్రమాదకరంగా వంగిపోయింది. స్తంభానికి ఉన్న సిమెంట్ బేస్ పూర్తిగా ఊడిపోవడంతో ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులు, తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈదురుగాలు లు వీచినా, భారీ వాహనాలు వెళ్లినా స్తంభం కూలిపోయి ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారు లు వెంటనే స్పందించి సిమెంట్ బేస్ ను రిపేర్ చేసి స్తంభాన్ని నిటారుగా నిలబెట్టాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## వివాహ వేడుకలో హాజరైన వాడవాలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు చింతూరి వెంకట్రావు



వాజేడు తెలంగాణ పత్రిక జులై 5.

వాజేడు మండలం. ధర్మవరం గ్రామంలో ఆదివారం కొప్పుల నరసింహారావు. సుజాత దంపతుల కుమారుడు శ్రీనాథ్. శ్రీనందిని ,వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు వివాహ వేడుకలో మాజీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు రాష్ట్ర నాయకులు అల్లిసూరిబాబు మండల అధ్యక్షులు గార నాగర్జునరావు ,కోశాధికారి పానేం సురేష్ ,తోట సతీష్. ఆదినారాయణ ,కొప్పుల మహేష్ ,సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# ముప్పుగా మారిన బైపాస్ రోడ్డు

-పట్టించుకోని అధికారులపై స్థానికుల ఆగ్రహం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 5

జగిత్యాల పట్టణంలోని రాజీవ్ రహదారి బైపాస్‌లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ సమీపంలో రహదారి తీవ్రంగా దెబ్బతిని వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా మారింది. రోడ్డు కుడివైపు భాగం పూర్తిగా కుంగిపోవడంతో కింద ఉన్న సిమెంట్ దిమ్మ విరిగిపోయి, దాని దిగువన ఉన్న కాలువ బయటపడింది. దీంతో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారిపై ప్రతిరోజూ వందలాది ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో రహదారి దెబ్బతిన్న విషయం గమనించలేక పలువురు వాహనదారులు కింద ఉన్న కాలువలో



పడిపోయి గాయపడిన ఘటనలు చోటుచేసుకు న్నాయని స్థానికులు తెలిపారు.భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతు పనులు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ముందస్తుగా చర్యలు తీసుకుని రహదారిని బాగు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతం దెబ్బతిన్న ప్రాంతానికి ఎలాంటి హెచ్చరిక బోర్డులు, రక్షణ బారికేడ్లు లేదా ప్రమాద సూచికలు కూడా ఏర్పాటు చేయకపోవ డంతో ప్రమాద ముప్పు మరింత పెరిగిందని స్థానికు లు పేర్కొంటున్నారు.అధికారులు తక్షణమే స్పందించి రహదారిని పునరుద్ధరించడంతో పాటు, కాలువపై బలమైన సిమెంట్ స్లాబ్ నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే ఎప్పుడైనా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వెల్దుర్తి--మెదక్ రహదారి గుంతలమయం.. ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం

-ఏళ్లుగా పట్టించుకోని అధికారులు
-ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారి
-వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజల డిమాండ్

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 05 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి--మెదక్ ప్రధాన రహదారి గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారడంతో ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడుగడుగునా ఏర్పడిన భారీ గుంతలతో ఈ రహదారిపై ప్రయాణం ప్రాణాలను పణంగా పెట్టినట్లుగా మారింది. వర్షాలకు గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో వాటి లోతు కనిపించక ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై ఉప్పులింగాపూర్, ఏదులపల్లి, రామాయిపల్లి, బండపోసాన్పల్లి, శెట్టిపల్లి, బొల్లారం, తిమ్మకపల్లి గ్రామాల ప్రజలు ప్రతిరోజూ విద్య, వైద్యం, ఉద్యోగాలు, వ్యవసాయ పనులు, వ్యాపార అవసరాల కోసం ప్రయాణిస్తుంటారు. మెదక్ జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి ఇదే ప్రధాన మార్గం కావడంతో ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే ఏళ్లుగా



రహదారి మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, చిన్నపాటి వర్షం కురిసినా రహదారి చెరువును తలపిస్తోందని, గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చినా శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇస్తున్నారని, ఆ తర్వాత రహదారి సమస్యను పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. స్థానికుల అభిప్రాయాలు: రాములు (వాహనదారుడు): "రోజూ



ఈ రహదారిపైనే ప్రయాణం చేస్తున్నాం. గుంతలు తప్పించబోయి ప్రమాదాలకు గురవుతున్నాం. వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలి." లక్ష్మమ్మ (గ్రామస్థురాలు): "వర్షం పడితే రోడ్డు పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. అనారోగ్యంతో ఉన్నవారిని ఆస్పత్రికి తీసుకెళ్లడం కూడా కష్టంగా మారింది." విద్యార్థులు: "ప్రతిరోజూ పాఠశాల, కళాశాలలకు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి వెంటనే రహదారిని బాగు చేయాలి." ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెల్దుర్తి--మెదక్ రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని గ్రామాల ప్రజలు, వాహనదారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

# డీసీసీ నూతన కమిటీ సభ్యులకు సన్మానం

నంగునూరు, జూలై 5(తెలంగాణ పత్రిక):

నంగునూరు మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట జిల్లా కమిటీకి నూతనంగా ఎంపికైన నాయకులకు ఆదివారం సన్మానం నిర్వహించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ లో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాపోలు రాజ్ బహుదూర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీసీ ఉపాధ్యక్షునిగా కొండంరాజపల్లికి చెందిన ఎల్ల శ్రీనివాస రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పాలమాకులకు చెందిన రంగు అశోక్ గౌడ్, మగ్ధుంపూర్ కు చెందిన శేరి సురేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యునిగా రాజగోపాలపేటకు చెందిన కాటం కనకయ్య లు ఎంపికయ్యారు. వీరిని కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకుడు రాపోలు రాజ్ బహుదూర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, రాజగోపాల్‌పేట సర్పంచ్ చేర్యాల వాణి రాధాకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ జీవన్ నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ బొల్లు శ్రీశైలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ కార్యవర్గానికి ఎంపికైన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ డీసీసీ కమిటీలలో అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకు ంటామన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంకితభావంతో పనిచేస్తా మని పేర్కొన్నారు. బాధ్యతలు అప్పగించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటం విద్యాసాగర్, గడ్డం కరుణాకర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రవి, వర్ధోలు అయిలయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చందానగర్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై విస్తృత అవగాహన


-ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాల పంపిణీ.. ప్రతి అర్హుడూ ఓటరు జాబితాను పరిశీలించుకోవాలని కట్ల శేఖర్ రెడ్డి పిలుపు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జులై 05,(తెలంగాణ పత్రిక)

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చందానగర్ పరిధిలోని ఇందిరానగర్ బస్తి లో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను ప్రజలకు పంపిణీ చేసిన నాయకులు, వాటిని సక్రమంగా ఎలా పూరించాలి, అవసరమైన పత్రాలు ఏమిటి, ఎక్కడ సమర్పించాలి వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు.



ఓటరు జాబితాలో పేరు నమోదు, చిరునామా మార్పు, ఇతర సవరణల కోసం నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి భారతీయ పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పాల్గొని తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని, అవసరమైన సవరణలు వెంటనే చేయించుకోవాలని



పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరి పాత్ర కీలకమని, ప్రతి ఓటు విలువైనదేనని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన పెంచడంతో పాటు, ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా భావిస్తోందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# అసంపూర్తి వంతెనకు నిధుల మంజూరుపై హర్షం

కామారెడ్డి ,జూలై 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)

కామారెడ్డి--మెదక్జిల్లాలను అనుసంధానిస్తూ నిర్మించిన వంతెన త్వరలో వినియోగంలోకి రానుంది. గతంలో నిర్మించిన ఈ వంతెనకు రెండువైపులా అప్రోచ్ రోడ్లు లేక వృథాగా ఉంది. అయితే తాజాగా ప్రభుత్వం నిధులను మంజూరు చేయడంతో రెండు జిల్లాలకు మధ్య రాకపోకలు సులువు కానున్నాయి. మంజీరా నదిపై హైలెవెల్ బ్రిడ్జి పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రూ. 22.50 కోట్లు నిధులు మంజూరు చేసింది. గతంలోనే ఇక్కడ వంతెన నిర్మించారు. అప్రోచ్ రోడ్లు లేక మెదక్-- కామారెడ్డి జిల్లాలకు అనుసంధానం లేకుండా పోయింది. కొన్నేళ్లుగా అసంపూర్తిగా ఉన్న ఈ వంతెన కారణంగా పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ నిధులను సాధించుకోగలిగారు. ఈ వంతెన చుట్టూ ఉన్న పది గ్రామాలకు





పైగా ఉన్న ప్రజల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి స్పందించి నిధులు విడుదల చేశారు. మెదక్, కామారెడ్డి జిల్లాల సరిహద్దులో మంజీరా నదిపై 2017లో సుమారు రూ. 18కోట్లతో 320 మీటర్ల వంతెన నిర్మించారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం రాంతీర్థం, కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం వెంకంపల్లి గ్రామాలను కలిపేందుకు ఈ వంతెనను నిర్మించారు. అయితే వంతెన నిర్మాణం పూర్తయినప్పటికీ అనుసంధాన రోడ్డు పూర్తి కాకపోవడంతో రూ.కోట్లు వెచ్చించి కట్టిన వంతెన వృథాగా మారింది. ఫలితంగా రెండు జిల్లాల అభివృద్ధికి ఉపయోగపడాల్సిన ఈ వంతెన నిరుపయోగంగా మిగిలిపోయింది. వంతెనకు ఓవైపు రాంతీర్థం వైపు నుంచి పాపన్నపేట వరకు సుమారు 2.9 కి.మీ అనుసంధాన రోడ్డు నిర్మించాల్సి ఉంది. దీనికోసం సుమారు 15 ఎకరాలు సలాం అవసరమైంది దీనికోసం అధికారులు చేసి మంత్ర నిర్మాణానికి సిద్ధం చేశారు.

# మైనంపల్లి రోహిత్ రావు చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం

-రూ. 22.50కోట్లతోమంజూరైన
-మంజీరా రోడ్డుపై హర్షం

పాపన్నపేట,జూలై 05:(తెలంగాణ పత్రిక)

మెదక్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు కృషి ఫలితంగా కామారెడ్డి జిల్లా, ధర్మారెడ్డి నుండి మెదక్ జిల్లా,పాపన్నపేట మండలం ముద్దాపూర్ వరకు,వెంకంపల్లి మీదుగా పాపన్నపేట వైపు- మంజీరా నదిపై హెచ్ ఎల్ బిం అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 22.50 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ శుభవార్తతో పాపన్నపేట మండల నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ ప్రజలు ఆదివారం రోజు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు చిత్ర పటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించి, టపాసులు కాల్చి,స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంపేట నరేందర్ గౌడ్ మాట్లాడుతూ వెంకంపల్లి,ముద్దాపూర్ గ్రామ ప్రజలు గత 20





సంవత్సరాలుగా మేము పడుతున్న బాధను అర్థం చేసుకుని మాకు రోడ్డు సౌకర్యం తెప్పించిన మా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.మా రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన డైనమిక్ లీడర్ మీరేనని కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. డా.మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలోనే మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,ఆయన ఒక ప్రజా నాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్పా,మాజీ జడ్పీటీసీ ఎల్.మల్లప్ప,కుర్తివాడ, లింగాయి పల్లి సర్పంచ్లు శ్రీధర్,సిద్ధప్ప,నాయకులు పంతులు భూమయ్యా, ఏడు పాయల దేవస్థానం మాజీ చైర్మన్ లు పార్శి నర్సింలు గుప్తా,కే.వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ మౌనిక రాజు నాయక్,మాజీ కో- ఆప్షన్ సభ్యులు ఎండీ.గౌస్ పాషా,పాపన్నపేట మాజీ ఉపసర్పంచ్ ఎండీ.ఖలీం, నాయకులు దోసనీ సంగమేశ్వర్,ముశెట్టి కిష్టయ్య, సుంకరి శివయ్య,బెస్త శ్రీశైలం, పిరంగి నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుంట భూ వివాదంతో మువ్వా విజయబాబుకు ఎలాంటి సంబంధం లేదు: కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 5

నల్లగుంట గ్రామంలోని సర్వే నంబర్ 273/1లో కొనసాగుతున్న భూ వివాదానికి తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబుకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. బాధిత రైతులు చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, రాజకీయ ఉద్దేశాలతో ఆయన పేరును వివాదంలోకి లాగడం తగదని ఖండించారు. ఆదివారం దమ్మపేటలోని వినాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్ మాట్లాడుతూ, ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తిపై ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు రొయ్యల కుమార్ మాట్లాడుతూ, నల్లగుంట సర్వే నంబర్ 273/1లో భూ వివాదం కొత్తది కాదని, 2009 సంవత్సరం నుంచే రైతులు, భూ యజమాని మధ్య వివాదం కొనసాగుతోందని తెలిపారు. ఇంతకాలం ప్రస్తావనలో లేని మువ్వా






విజయబాబు పేరును ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం వివాదంలోకి తీసుకురావడం విడ్డూరమని అన్నారు. భూ వివాదాలను న్యాయపరంగా, చట్టపరంగా పరిష్కరించుకోవాలే తప్ప రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. మువ్వా విజయబాబుపై ఆరోపణలు చేసే వారి వద్ద ఆధారాలు ఉంటే ప్రజల ముందుకు తీసుకురావాలని సవాల్ విసిరారు. లేనిపక్షంలో ఇలాంటి ఆరోపణలు కొనసాగితే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, దిశా కమిటీ సభ్యురాలు సొంగా యేసుమణి, ఏఎంసీ చైర్‌పర్సన్ వాసం రాణి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, జమీదార్ బంజర్ సర్పంచ్ ఈ. నాగభూషణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాకా రమేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిల నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు యర్రా ప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్, చిర్నేని వెంకయ్య, దారా రంగారావు, చింతల మురళి, దూదిగం రాంబాబు, ఆళ్ల పండు, మువ్వా విజయబాబు అభిమాన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

-నరసన్నపల్లి సర్పంచ్ రసమోల్ల రవి సహా
20 మంది చేరిక

కామారెడ్డి, జులై 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మండలం నరసన్నపల్లి గ్రామ సర్పంచ్ రసమోల్ల రవి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ఆదివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలే శ్రీకాంత్, రసమోల్ల భూమయ్య, చందన స్వామి, చందన చంద్రం, రసమోల్ల రాజయ్య, ధ్యాప చిన్న అంజయ్య, పిట్టల నర్సింలు, ఆలే రాజయ్య, రసమోల్ల స్వామి, ధ్యాప రవి తదితరులు సహా సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ



సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా ఆకర్షితులవుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని, అందుకే అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, గౌరవం లభిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన నాయకులు మహమ్మద్ ఇలియాస్, కామారెడ్డి మండల అధ్యక్షులు రాజా గౌడ్, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్, యువజన కాంగ్రెస్ నాయకులు హనుమాన్లు, రామ్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు భూమని బాలరాజ్, రెడ్డి నాయక్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల తీరుతుంది

-మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



చందూరు తెలంగాణ పత్రిక జులై 5

చందూరు మున్సిపాలిటీలోని 8వ వార్డుకు చెందిన గందూరి నగేష్ గారి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమము చందూరు మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,, మాట్లాడుతూ పేదల సొంత ఇంటికాలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్ని అందిస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పేదలకు ఒక వరం లాంటిదని తెలిపారు ఈ సందర్భంగా గందూరి నగేష్ దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి గృహ ప్రవేశ కార్యక్రమముకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళమారయ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐతరాజు మల్లేష్ పాల్గొనడం జరిగింది.

## గ్రామదేవతలకు భక్తి శ్రద్ధలతో పూజలు

-అష్ట లో ఊర పండుగా



ముధోల్:05జూలై(తెలంగాణ పత్రిక)

ఈయేడు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పుష్కలంగా పండాలని మండలంలోని అష్ట గ్రామంలో గ్రామస్తులు గ్రామదేవతలకు భక్తి శ్రద్ధలతో పూజలను చేశారు. ఐదు రోజుల నుండి ముత్యాలమ్మ, మహా లక్ష్మి, మర్రవ్వ, ఊరడవ్వ దేవతలకు డప్పు వాయిద్యాల మధ్య ఊర పండుగాను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మహిళలు మంగళ హారతులతో శోభయాత్రగా వెళ్లి నైవేద్యాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. దీంతో సర్పంచ్ రావుల లావణ్య -శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి యేట ఊర పండుగను గ్రామస్తులంతా కలిసి మెలిసి జరుపుకోవడం జరుగుతుందన్నారు. గత పూర్వికుల కాలం నుండి సాంప్రదాయంగా ఊర పండుగాను కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సావిత్ర కోటయ్య ,విడిసి సభ్యులు కనకాపురం ముత్యం, అజయ్ రెడ్డి, భూమేష్, అశోక్, రాజన్న, సాయిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముకుందాపురం గ్రామంలో జుఎ బస్సు ఆపాలని RTC డిపో మేనేజర్‌కు వినతిపత్రం



మునగాల - ప్రతినిధి, జూలై 5 తెలంగాణ పత్రిక

మునగాల మండలం ముకుందాపురం గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం జుఎ బస్సును ముకుందాపురం గ్రామంలో ఆపాలని కోదాడ =ుజ డిపో మేనేజర్ కి ఆదివారం గ్రామస్థులు వినతిపత్రం అందించారు. ముకుందాపురం గ్రామం పరిసర ప్రాంతాలైన నడిగూడెం, చిలుకూరు మండలాల ప్రజలు ముకుందాపురం గ్రామం వద్ద ప్రయాణం చేయడం జరుగుతుంది. నేషనల్ హైవే మీద ఉండడం వల్ల కోదాడ, సూర్యాపేట, హైదరాబాద్ లాంటి సుదూర ప్రయాణాలు ఇక్కడ నుండి సాగిస్తున్నారు కావున గ్రామస్తులకు, విద్యార్థులకు, వృద్ధులకు పరిసర ప్రాంతాల ప్రజల రవాణా సౌకర్యం మెరుగుపడేందుకు జుఎ బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని వినతిలో కోరారు...డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములమ్మ, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బొల్లా వెంకట్ రెడ్డి, ముసుకుల సైదిరెడ్డి పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టాలి

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 5 తెలంగాణ పత్రిక

తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు, రజాకార్ల నిరంకుశపాలనకు ఎదురు తిరిగి తన అమూల్యమైన ప్రాణాలు అర్పించిన దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట స్ఫూర్తిగా నిలిచారని వారి జీవిత చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియడం కోసం విద్యార్థులకు పాఠ్యాంశాలలో ప్రభుత్వం అధికారికంగా ప్రవేశపెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షుడు చిత్తారు సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య అమృత్వాన్ని ప్రభుత్వం గుర్తించాలని చెప్పారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో, ఖమ్మంలోని



లకారం ట్యాంక్ బండ్ పైన దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దొరల గడీలను బద్దలు కొట్టే క్రమంలో తుపాకీ తూటాలకు బలి అయిన దొడ్డి కొమరయ్య ప్రజా ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచారని, తెలంగాణను గుర్తుచేసు కున్నప్పుడల్లా మొట్ట మొదట దొడ్డి కొమరయ్యను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలందరికీ ఉందని, ఈ విషయం భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం ఉందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మొరిమేకల కోటయ్య, కొమ్మినేపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లిఖార్జున రావు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, శీలం పుల్లయ్య వాకదాని కోటేశ్వరరావు, పొదిలి భూపతి యాదవ్, పాటిబండ్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, బాధవత్ నాగరాజు, దేరంగుల తిరపయ్య, వాకదాని వలరాజు యాదవ్, జలగం శ్రీను, మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, బొమ్మగాని లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కిరణం

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 5 తెలంగాణ పత్రిక

వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఆత్మకిరణం కిలారు కిరణ్ మదన్ మరణం తర్వాత ఏడాదికాలంగా వైరా బిఆర్ఎస్ రాజకీయాల్లో అసబ్దత అలుముకుంది పార్టీ అధిష్టానం మదన్ లాల్ స్థానం లో ఆయన సతీమణి మంజులాని రాజకీయాల్లోకి తీసుకువచ్చి వైరా నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జ్ పదవిని ఇచ్చి రాబోవు సార్వత్ర ఎన్నికల్లో నిలబెట్టాలని అనుకున్నప్పటికీ, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, లకావత్ గిరిబాబు బాలాజీ నాయక్ మరి కొందరు ఆ పదవి కోసం పోటీ పడటంతో అధిష్టానం ఇన్చార్జి పదవిని పెండింగ్లో పెట్టడం జరిగింది. ఈ క్రమంలో గిరిజన నేతలల్లో పోటీ ఉండటంతో ఆర్జీవి కృష్ణకి ఆ పదవుని ఇవ్వటం జరిగింది. మదన్ లాల్ ఆత్మీయుడు, అత్యంత సన్నిహితుడు కిలారు కిరణ్ విద్యావంతురాలైన మదన్ లాల్ కూతుర్ని తెర మీదకు తెచ్చారు. వాక్చాతుర్యం, అందర్నీ కలుపుకుపోయే చొరవ, తండ్రి ఆలోచనలు కలిగి ఉండటంతో ఆమె రాజకీయంగా రాణిస్తుందని కిరణ్ భావించారు. ఆమెకు నచ్చజెప్పి వైరా నియోజకవర్గ ప్రజలను పరిచయం చేస్తున్నారు. రోజుకి రెండు మూడు గ్రామాలు తిరుగుతూ ప్రజల కష్టనష్టాలను సమస్యలను తెలుసుకుంటున్నారు. కిరణ్ మనిషి మనీషా లక్ష్మి వెంటే ఉంటూ ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ ప్రజలను చేస్తున్నారు యుక్త వయసులో ఉన్న యువత కావడంతో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంలో ముందుంటారని కి లార్ కిరణ్ భావించి ఆమెను ఒప్పించి రాజకీయాల్లోకి తీసుకువచ్చారు నిత్యమైన గెలుపు కోసం ఆయన ఉన్నతి కోసం తపించిన కిరణ్ మదన్లాల్ మరణం తర్వాత చెల్లించి పోయారు ఆయన వారసురాలిగా కూతురిని రాజకీయాల్లో నిలిపి టికెట్ తెప్పించుకొని తండ్రి స్థానంలో ఎమ్మెల్యేగా చూడాలని కిరణ్ ఆకాంక్షగా చెబుతారు ఆయన ఆదివారం తెలంగాణ పత్రికతో మాట్లాడుతూ మదన్ లాల్ తో తనకున్న అనుబంధాలను పంచుకున్నారు తాను నెదర్లాండ్లో ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ గా పనిచేసి ఆ తర్వాత ఇండియాకు వచ్చిన తర్వాత మదనలతో సాంగత్యం మొదలైంది అన్నారు ఆయన స్నేహం చాలా గొప్పదని స్నేహానికి ప్రాణమిచ్చే మనిషిని తెలిపారు గత దశాబ్దంగా ఆయనతో రాజకీయంగా పనిచేశానని అన్నారు శ్రీనివాస్ రెడ్డితో రాజకీయ విభేదం ఉన్నప్పటికీ తన గ్రామం మొత్తం ఒకవైపు ఉన్న నేనొక్కడినే ఒకవైపు ఉండి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు సైన్స్ కంప్యూటర్ చేసిన కిలారు కిరణ్ లక్షల ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఎదురులేనిలో ఉద్యోగం వదిలిపెట్టి గ్రామానికి సేవ చేయాలనే దృక్పథంతో ఇండియాకు వచ్చారు తన తండ్రి కిలారు సీతారామయ్య మార్కెట్ పార్టీ సిపిఎం ఓల్డ్ టైమర్ గా పనిచేశారు అభ్యుదయ భావాలు కలిగినటువంటి కిరణ్ కుటుంబంలో పుట్టిన కిరణ్ అదే భావాలను పనికి పుచ్చుకొని గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతున్నారు గడిచిన స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి పది వార్డులకు గాను ఐదు వార్డులు మన అనుచరులను గెలిపించుకొని గెలుచుకొని సర్పంచ్ పదవిని కొద్దిలో మెజార్టీతో కోల్పోయారు అమ్మపాలెం గ్రామంలో బలమైన సామాజిక వర్గంగా ప్రజాధరణ కలిగిన నాయకుడిగా ఉన్న ఆయన మదన్లాల్ కూతురు మనీషా లక్ష్మి ని ఎమ్మెల్యేగా చేయటమే తన లక్ష్యంగా చెప్పారు

# ఈనెల 13న కలెక్టరేట్ల ఎదుట నిరసన

-15న సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా
-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గం పిలుపు

కామారెడ్డి ,జూలై 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) యాక్టింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని అభిప్రాయపడ్డారు. ఈనెల 13న అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేసి నిరసనలు తెలిపాలని కోరారు. 15న రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. శనివారం హైదరాబాద్లోని త్యాగరాయ గానసభలో యాక్టింగ్ అధ్యక్ష?్నలు పిల్లి రాంచందర్ అధ్యక్ష?త టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. జర్నలిస్టుల హెల్త్కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు . హెల్త్ కార్డులు నిమ్స్



ఆస్పత్రి మినహా ఏ ఇతర కార్పొరేట్ ఆస్పత్రుల్లో పని చేయడం లేదని వ్యాఖ్యనించారు. వెంటనే జర్నలిస్టులందరికీ నూతన హెల్త్కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఇండ్ల స్థలాలపై నిర్ణయం తీసుకోకపోవడంతో కార్యాచరణ ముందుకు సాగడం లేదని తెలిపారు. ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు జర్నలిస్టులకు ఆశలు కల్పించి ఆ తర్వాత వారి ఆశలపై నీళ్లు చల్లుతోందని విమర్శించారు. అక్రిడిడేషన్ కార్డుల పంపిణీ ఆలస్యమవుతున్నదని, అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడిడేషన్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డులు ఆలస్యం కావడంతో బస్పాసులు రాక జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తేచేశారు. జర్నలిస్టులకు పెన్షన్ రూ. 10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఆగస్టు నెలఖారులో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభలు**

జూలై నెలఖారు వరకు అన్ని జిల్లాల మహాసభలు, ఆగస్టు నెలఖారులో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని చెప్పారు. మహాసభలను విజయవంతం చేసేందుకు యాక్టింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాంచందర్ను మహాసభ నిర్వహణకు ఆహ్వాన సంఘం కన్వీనర్ గా రాష్ట్ర కార్యవర్గం ఎన్నుకుంది. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఎల్గొయి ప్రభాకర్, తాటికొండ కృష్ణ, మానిక్ ప్రభు, గుడిగ రఘు, రాజశేఖర్, కార్యదర్శి సలీమ, చంద్రశేఖర్, నవీన్, అరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం

:రాయికల్లో సఖి సంకల్ప ఆధ్వర్యంలో 15 స్టాల్స్ ఏర్పాటు

రాయికల్ మండల జులై 05(తెలంగాణ పత్రిక): మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించి ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో సఖి సంకల్ప మహిళా కమ్యూనిటీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో 15 వ్యాపార స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు సంస్థ వ్యవస్థాపకురాలు సుకన్య సిద్ధార్థ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమలోని ప్రతిభను వెలికితీసుకుని స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. స్టాల్స్లో మహిళల చేత తయారైన వస్తువులు, హ్యాండీక్రాఫ్ట్స్, జూట్ ఉత్పత్తులు, గృహోపయోగ వస్తువులు, ఫ్యాషన్ ఉత్పత్తులు తదితర వాటిని ప్రదర్శనతో పాటు విక్రయానికి ఉంచినట్లు పేర్కొన్నారు. సఖి సంకల్ప సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు డిజిటల్ స్కిల్స్, కంప్యూటర్ కోర్సులు, బ్యూటీషియన్, టైలరింగ్, జూట్ బ్యాగ్ తయారీ, సోషల్ మీడియా ప్రమోషన్,



ఈ-కామర్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్క్ ఫ్రం హోమ్ అవకాశాలు వంటి పలు రంగాల్లో శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా త్వరలో రాయికల్లో సఖి సంకల్ప ఆధ్వర్యంలో జూట్ బ్యాగ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు సుకన్య సిద్ధార్థ్ వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పర్యావరణ హిత ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా పారిశ్రామికవేత్తలు,స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొని స్టాల్స్ను సందర్శించి నిర్వాహకులను అభినందించారు.

# విరసం ఆవిర్భావ దినోత్సవ సభ అడ్డుకోవడం బావ స్వేచ్ఛ హరించడమే

-రైతు కూలి సంఘం కామారెడ్డి జిల్లా నాయకులు ఫిరంగి రాజేశ్వర్



కామారెడ్డి ,జూలై 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగు విప్లవ రచయితల సంఘం (విరసం)ఆవిర్భావ దినోత్సవసభ అడ్డుకోవడం పూర్తిగా భావాస్వేచ్ఛ ను హరించడమే. ఈ చర్యకు పాల్పడిన రేవంత్ సర్కార్ కుటిలనీతి నీ రైతుకూలీ సంఘం (ఆర్ సి ఎస్ )తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం,రాష్ట్ర కమిటి సభ్యులుపిరంగి రాజేశ్వర్ తీవ్రంగా ఖండించారు.తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ కేంద్రంలోని నరేంద్ర మోడీ చేతిలో కీలుబొమ్మగా మారింది. విప్లవోద్యమాలు, ప్రజాస్వామిక ఉద్యమాలు అణచివేయడమేవీరి ప్రధాన లక్ష్యం. మేము రాజ్యాంగ బద్ధులమంటు రాజ్యాంగాన్ని నిలువున పాతరవేస్తు న్నారు. విప్లవ రచయితల సంఘం ఆవిర్భావ దినోత్సవసభను కుట్రపూరితంగానే పర్మిషన్ ఇవ్వకుండా నిలిపివేయించడం, హాలు యాజమాన్యాన్ని బెదిరించడం రాజ్యాంగం లోని ఏ హక్కు ద్వారా చేసిందో రేవంత్ సర్కార్ సమాధానం చెప్పాలని అన్నారు. మాది ప్రజాస్వామిక పాలన అంటూ ఊదరగొట్టిన రేవంత్ సర్కార్ కేంద్రంలోని మోడీ సర్కార్ మోచేతి నీళ్లు తాగుతూ తెలంగాణలో అప్రకటిత నిషేధాలను నిర్బంధాలను కొనసాగిస్తున్నాడు. ఈరోజు రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా ప్రజలు గొడుమంటున్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేవలం సంపన్నుల కోసమే రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణలో పాలన సాగిస్తుంది. కేంద్రం చేతిలో కీలుబొమ్మయిన రేవంత్ సర్కారుకు ప్రజలు ప్రజాఉద్యమాల ద్వారా తగిన గుణపాఠం చెబుతారని రైతు కూలి సంఘం(ఆర్ సి ఎస్ )రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, రాష్ట్ర కమిటి సభ్యులు పిరంగి రాజేశ్వర్ తెలియజేశారు.

# దోమకొండసర్పంచ్ నర్సయ్యను నిలదీసిన రెడ్డి కులస్తులు

-సారీ చెప్పడంతో సద్దుమణిగిన వివాదం.


కామారెడ్డి , జూలై 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ సర్పంచ్ ఐరేని నర్సయ్యను ఆ గ్రామానికి చెందిన రెడ్డి కులస్తులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిలదీశారు. గత నెల 28 వ తేదీన ఊర పండగ కమిటీ సభ్యుల సమావేశంలో సర్పంచ్ ఓ వ్యక్తిపై చేసిన అనుచిత వ్యాఖ్యల వల్ల వివాదం రాజుకుంది. ఇట్టి విషయంలో రెడ్డి కులస్థులు గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకుని సర్పంచ్ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ గా ఎన్నికల్లో గెలిచిన నాటి నుంచి రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారిపై తప్పుడు ఆరోపణలు చేయడంతో పాటు, వ్యక్తిగత దూషణలు, కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. చివరకు మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని సర్పంచ్ నర్సయ్య సారీ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. మరోసారి ఇలాంటి సంఘటన జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి, జూలై 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజక వర్గంలోని పలు వివాహలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఈ కార్యక్రమం లో డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, ఎడ్ల రాజిరెడ్డి, ఇప్ప శ్రీనివాస్, భీంరెడ్డి, శ్రీనివాస్, గూడెం శ్రీనివాస్, రమేష్ గౌడ్, యాదవరెడ్డి, అశోక్ రెడ్డి, సందీప్, సత్యం, వాజీద్, షేరు, మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, కమలాకర్, గుడుగుల శ్రీనివాస్, సర్పంచులు, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా పుస్తకాల విక్రయాలా

## సెయింట్ క్లారెట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

మేడ్చల్, జూలై 5 తెలంగాణ పత్రిక

పట్టణంలోని సెయింట్ క్లారెట్ ఉన్నత పాఠశాల ఆవరణలో సంబంధిత శాఖల అనుమతులు లేకుండానే తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు తదితర విద్యా సామగ్రిని విక్రయిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అడ్మిషన్ ఫీజులు, వార్షిక ఫీజులను భారీగా వసూలు చేసిన అనంతరం, పాఠశాలలు ప్రారంభమైన తర్వాత కూడా పుస్తకాలు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై దాదాపు 20




రోజులు గడుస్తున్నప్పటికీ, ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్నట్లు చెబుతున్న ఇలాంటి వ్యవహారాలపై విద్యాశాఖ అధికారులు ఇప్పటివరకు సమర్థవంతమైన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే గుర్తింపును కూడా రద్దు చేయాలని ప్రజలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలపై విద్యాశాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు. అయితే, ఈ ఆరోపణలపై సెయింట్ క్లారెట్ పాఠశాల యాజమాన్యం స్పందన ఇంకా తెలియరాలేదు. విద్యాశాఖ అధికారులు ఈ వ్యవహారంపై ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# దేవుడికి మద్యం నైవేద్యంగా సమర్పించే భారతదేశంలోని అరుదైన ఆలయం.. ఎక్కడ ఉందో తెలుసా?

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఉజ్జయినిలోని ప్రసిద్ధ కాల భైరవ ఆలయంలో భక్తులు దేవుడికి మద్యం నైవేద్యంగా సమర్పించడం శతాబ్దాలుగా కొనసాగుతున్న అరుదైన సంప్రదాయం. విగ్రహం నోటి వద్ద ఉంచిన మద్యం క్షణాల్లో మాయమవడం ఇప్పటికీ ఒక మిస్టరీగా నిలిచింది. ఈ ఆలయ విశేషాలు, తాంత్రిక సంప్రదాయం, భక్తుల విశ్వాసాల గురించి తెలుసుకోండిభారతదేశం అనేక పురాతన, ఆధ్యాత్మిక, రహస్యమైన ఆలయాలకు నిలయం. ప్రతి ఆలయానికి ప్రత్యేకమైన ఆచారాలు, సంప్రదాయాలు, నైవేద్యాలు ఉంటాయి. సాధారణంగా దేవాలయాల్లో భక్తులు పండ్లు, కొబ్బరికాయలు, లడ్డూలు, పేడాలు, బర్ఫీలు వంటి సాత్విక నైవేద్యాలను సమర్పిస్తారు. అయితే, ఈ సంప్రదాయాలకు పూర్తిగా భిన్నంగా, దేవుడికి మద్యం నైవేద్యంగా సమర్పించే ఒక విశిష్ట ఆలయం కూడా భారతదేశంలో ఉంది. ఆ ఆలయమే మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నగరంలో ఉన్న ప్రసిద్ధ 'కాల భైరవ ఆలయం'. మహాకాళేశ్వర జ్యోతిర్లింగానికి ప్రసిద్ధి చెందిన ఈ పవిత్ర నగరంలో, కాల భైరవ స్వామికి దేశీయ, విదేశీ మద్యం, విస్కీ వంటి పానీయాలను నైవేద్యంగా సమర్పించడం శతాబ్దాలుగా కొనసాగుతున్న ప్రత్యేక సంప్రదాయం. భక్తులు స్వయంగా మద్యం సీసాలను తీసుకువచ్చి స్వామివారి పాదాల వద్ద సమర్పిస్తారు. ఈ దృశ్యాన్ని తొలిసారి చూసే వారు ఆశ్చర్యానికి గురవుతారుతంత్ర శాస్త్రంలో కాల భైరవుని ప్రాధాన్యం సనాతన ధర్మంలో సాధారణంగా మద్యం సేవించడం లేదా ఆలయాల్లో సమర్పించడం అనుచితంగా భావిస్తారు. కానీ, కాల భైరవ స్వామి ఆలయంలో మాత్రం



పరిస్థితి భిన్నంగా ఉంటుంది. తంత్ర శాస్త్రం, తాంత్రిక సంప్రదాయాల ప్రకారం కాల భైరవుడు పరమశివుని ఉగ్ర స్వరూపం. ఈ రూపాన్ని ఆరాధించే ప్రత్యేక పూజా విధానాల్లో మద్యం వంటి తామసిక నైవేద్యాలకు ప్రాధాన్యం ఉందని విశ్వసిస్తారు. అందుకే ఈ ఆలయంలో ఈ సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతోంది. క్షణాల్లో మాయమయ్యే మద్యం... ఇప్పటికీ మిస్టరీ! ఈ ఆలయంలో అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, భక్తులు సమర్పించిన మద్యాన్ని పురోహితులు ఒక చిన్న పళ్ళెంలో పోసి, కాల భైరవ స్వామి విగ్రహం నోటి వద్ద ఉంచుతారు. కొన్ని క్షణాల్లోనే ఆ పళ్ళెంలోని మద్యం పూర్తిగా కనిపించకుండా పోతుంది. విగ్రహం నోటి వద్ద ఎలాంటి రంధ్రం, గొట్టం లేదా ప్రత్యేక ఏర్పాటు కనిపించకపోయినా ఇలా జరగడం ఇప్పటికీ భక్తులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దీనిపై కాలక్రమేణా అనేక చర్చలు జరిగినప్పటికీ, భక్తులు దీనిని కాల భైరవ స్వామి మహిమగా భావిస్తారు. మరోవైపు, దీనికి సహజమైన లేదా శాస్త్రీయ వివరణ ఉండవచ్చని కొందరు పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. అయితే దీనిపై ఏకాభిప్రాయం మాత్రం ఇప్పటికీ లేదు. ఉజ్జయిని యాత్రలో కాల భైరవ దర్శనం ఎందుకు తప్పనిసరి? ఉజ్జయిని నగరానికి కాల భైరవ స్వామిని క్షేత్రపాలకుడు, సేనాధిపతి, నగర రక్షకుడుగా భావిస్తారు. స్థానిక విశ్వాసాల ప్రకారం, మహాకాళేశ్వరుని దర్శనంతో పాటు కాల భైరవ స్వామిని కూడా దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నప్పుడే ఉజ్జయిని యాత్ర సంపూర్ణమైనదిగా భావిస్తారు. నగరాన్ని రక్షించే అధిదేవతగా ఆయనకు విశేష గౌరవం ఉంది. అందుకే దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు ప్రతి ఏడాది ఈ ఆలయాన్ని సందర్శించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు.

# టాబ్లెట్ మధ్యలో గీత ఎందుకు ఉంటుంది? 99 మందికి తెలియని నిజం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

అనారోగ్యంగా ఉన్నప్పుడు తీసుకునే చాలా మాత్రల మధ్యలో ఒక గీత కనిపిస్తుంది. చాలామంది దీనిని కేవలం డిజైన్‌లో భాగంగా భావించినప్పటికీ, దీనిని 'స్కోర్ లైన్' అని పిలుస్తారు. మాత్రను సమాన భాగాలుగా విభజించి సరైన మోతాదులో మందు తీసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది మనం తీసుకునే మాత్రలను ఎప్పుడైనా జాగ్రత్తగా గమనిస్తే వాటి మధ్యలో ఒక నిటారు గీత కనిపిస్తుంది. చాలామంది దీనిని మాత్రల డిజైన్‌లో భాగంగా భావిస్తారు. అయితే ఆ గీతకు ప్రత్యేకమైన ప్రయోజనం ఉందని చాలా మందికి తెలియదుమాత్రలపై గీత ఎందుకు ఉంటుంది? మాత్రల మధ్యలో కనిపించే నిటారు గీతను వైద్య పరిభాషలో 'స్కోర్ లైన్' (ాఎశీతీవ ాఱఅవ) లేదా 'బ్రేక్ లైన్' (దీతీఋఱఏ ాఱఅవ) అని పిలుస్తారు. ఈ గీతను మాత్రను సమాన భాగాలుగా విభజించడానికి ప్రత్యేకంగా రూపొందిస్తారు. దీనివల్ల రోగి అవసరమైన మోతాదులో మాత్రమే మందును తీసుకునే అవకాశం ఉంటుంది. సరైన మోతాదు కోసం కీలక పాత్ర కొన్ని సందర్భాల్లో వైద్యులు పూర్తి మాత్రకు బదులుగా సగం మాత్ర మాత్రమే తీసుకోవాలని సూచిస్తారు. ఉదాహరణకు 500 మిల్లీగ్రాముల టాబ్లెట్‌లో 250 మిల్లీగ్రాముల మోతాదు అవసరమైతే, స్కోర్ లైన్ ఉన్న మాత్రను సులభంగా రెండు సమాన భాగాలుగా విభజించవచ్చు. దీంతో సరైన మోతాదు అందడంతో పాటు అధిక మోతాదు తీసుకునే ప్రమాదం కూడా తగ్గుతుంది. వృద్ధులు, పిల్లలకు మరింత సౌకర్యం



పెద్ద పరిమాణంలో ఉండే మాత్రలను మింగడం వృద్ధులకు, చిన్న పిల్లలకు కొన్నిసార్లు కష్టంగా ఉంటుంది. అలాంటి సమయంలో స్కోర్ లైన్ ఉన్న మాత్రలను చిన్న భాగాలుగా విరిచి తీసుకోవడం సులభమవుతుంది. అందుకే అనేక మందుల తయారీ సంస్థలు ఈ సౌకర్యాన్ని కల్పిస్తుంటాయి. అన్ని మాత్రలను విరవచ్చా? మాత్రపై గీత ఉందని ప్రతి మాత్రను విరవడం సరైన పద్ధతి కాదు. కొన్ని ప్రత్యేక రకాల మందులు శరీరంలో నెమ్మదిగా విడుదలయ్యే విధంగా తయారు చేస్తారు. అలాంటి మాత్రలను విరవడం లేదా నలిపివేయడం వల్ల వాటి ప్రభావం మారిపోవచ్చు. అలాగే కొన్ని మాత్రలకు స్కోర్ లైన్ ఉండదు. వాటిని తప్పనిసరిగా పూర్తిగా మింగాల్సి ఉంటుంది. వైద్యుల సూచనలు తప్పనిసరి మందులను మింగలేక కొందరు మాత్రలను తమ ఇష్టానుసారం నలిపి తీసుకుంటుంటారు. అయితే ఇలా చేయడం వల్ల మందు ప్రభావశీలత తగ్గిపోవచ్చు లేదా దుష్ప్రభావాలు కలగవచ్చు. అందువల్ల ఏ మాత్రనైనా విరవడానికి, నలిపివేయడానికి లేదా సగం మోతాదులో తీసుకోవడానికి ముందు వైద్యుడు లేదా ఫార్మసిస్ట్ సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. మొత్తానికి, మాత్రలపై ఉండే గీత కేవలం డిజైన్ కోసం కాదు. అది సరైన మోతాదు అందించడానికి, రోగులకు సౌకర్యం కల్పించడానికి రూపొందించిన ముఖ్యమైన గుర్తు. కాబట్టి మందుల విషయంలో స్వయంగా నిర్ణయాలు తీసుకోకుండా నిపుణుల సూచనలను పాటించడం ఆరోగ్యానికి మంచిది

# నేషనల్ అథ్లెటిక్స్‌కు ఎంపికైన భోగరాజు హరినాథ్‌కు ఘన సన్మానం



తెలంగాణ పత్రిక, సూర్యాపేట, జులై 5

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ కనబర్చి నేషనల్ స్థాయికి ఎంపికైన దోసపాడు గ్రామానికి చెందిన భోగరాజు హరినాథ్‌ను జిల్లా కాంగ్రెస్ నాయకులు శేనగాని రాంబాబు గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలలో గుర్తింపు పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. భోగరాజు హరినాథ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ బెంజారపు రమేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎస్కే సాజిత్ ఖాన్, ఎస్బీ కానిస్టేబుల్ రమేష్ గౌడ్, ఏఆర్ కానిస్టేబుల్ కొమ్మానబోయిన గోపి, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఎస్కే అబ్బాస్ బాయ్, గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్, పేర్ల గిరి యాదవ్, సాధనాల ఉపేందర్, తరాల కిరీటి యాదవ్, రానపంగు బ్రమ్మం జాటోత్ తరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గురుకుల ఇంటర్మీడియట్ స్పాట్ కౌన్సిలింగ్

ముధోల్: 05జూలై(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ మండలంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు గురుకుల ఇంటర్మీడియట్ స్పాట్ కౌన్సిలింగ్ లెఫ్ట్ పోచంపాడ్ గురుకుల సాంఘిక కళాశాల, పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ముధోల్ గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ కే. వెంకటేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని లెఫ్ట్ పోచంపాడ్ సాంఘిక సంక్షేమ బాలుర ,బాలికల పాఠశాల, కళాశాలలో సోమవారం ఉదయం 9 గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు పదో తరగతి మార్కుల మెమో, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు టీసి, బోనఫైడ్ తో కళాశాలకు హాజరు కావాలన్నారు. పదో తరగతి మార్కుల ఆధారంగా మెరిట్ లిస్ట్ మధ్యాహ్నం విడుదల చేసి విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

# శివాలయం ప్రాంగణంలో శ్రమదానంతో పిచ్చి మొక్కలు తొలగింపు



కామారెడ్డి, జూలై 05 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో గల శివాలయ ఆవరణలో దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి ఆలయ పరిసరాలను పూర్తిగా పరిశుభ్రం చేశారు. వర్షాకాలంలో పాములు, విషపురుగులు దోమలు వంటి వాటి సంచారం పెరిగే అవకాశం ఉండటంతో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులు పరిశుభ్రమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఆలయ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆలయ పవిత్రతను కాపాడేందుకు గ్రామస్థులు, భక్తులు ఎల్లప్పుడూ సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం నిర్వహించి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# మనిషికే సవాల్ ప్రకృతి ఇచ్చిన సూపర్ పవర్ గద్ద కథ తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే

**-ఈ సృష్టిలో ఎన్నో అద్భుతాలు దాగివున్నాయి**



తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం

ఒక్కో జీవిది ఒక్కో ప్రత్యేకత. వాటిలో గద్ద రూటే సపరేట్. ఆకాశంలో కిలోమీటర్ ఎత్తులో ఎగురుతున్న గద్ద.. నేలపై కదులుతున్న చిన్న ఎలుకను ఎలా పసిగట్టగలుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? దీన్ని వెనక పెద్ద కథే ఉంది. ప్రకృతి సృష్టించిన ఈ విజువల్ వండర్ గురించి తెలుసుకుందాంప్రకృతిలో జీవుల పరిణామ క్రమం ఎంత విచిత్రంగా ఉంటుందో చెప్పడానికి గద్ద చూపుకు, మనుషుల దృష్టికి ఉన్న తేడాలే ఒక పెద్ద ఉదాహరణ. మనుషులం మనం రంగులను గుర్తించడంలో, ఒక వస్తువుపై దృష్టి పెట్టడంలో అద్భుతమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నామని గర్వపడతాం. కానీ గాల్లో ఎగిరే గద్దల దృష్టి మానవ మేధస్సుకు కూడా అందనంత ఎత్తులో ఉంటుంది. గద్ద చూపు ఎంత పదునైనదో చెప్పడానికి సైంటిఫిక్ ఆధారాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆక్విలా జాతికి చెందిన బంగారు గద్దల చూపు, మనుషుల కంటే 4 నుండి 8 రెట్లు ఎక్కువ పదునైనది. పరిపూర్ణమైన చూపు ఉన్న ఒక మనిషి కేవలం 200 మీటర్ల దూరం నుండి చూడగలిగే వస్తువును, ఒక గద్ద ఏకంగా 1.6 కిలోమీటర్ల దూరం నుంచే స్పష్టంగా చూడగలదు. దీనికి కారణం వారి కంటి రెటినాలో ఉండే కాంతి గ్రాహక కణాలు. మనుషుల్లో ఈ కణాలు ఒక చదరపు మిల్లీమీటరుకు 2 లక్షలు ఉంటే, గద్దల కళ్లల్లో ఏకంగా 10 లక్షల కణాలు ఉంటాయి. ఈ హై డెన్సిటీ వల్లే ఆకాశంలో ఎంత ఎత్తులో ఉన్నా, నేలపై కదిలే చిన్నపాటి ఎరను కూడా అవి సులువుగా పసిగట్టగలవుఏరియల్ వ్యూ.. తల తిప్పకుండానే 340 డిగ్రీలు.. మనుషులు తమ తల తిప్పకుండా కేవలం కళ్లతో గరిష్టంగా 180 డిగ్రీల కోణాన్ని మాత్రమే చూడగలరు. కానీ గద్దలు తమ తలను అస్సలు తిప్పకుండానే ఏకంగా 340 డిగ్రీల పరిధిని క్లియర్‌గా గమనించగలవు. గద్దల శరీర పరిమాణంతో పోలిస్తే వాటి కళు చాలా పెద్దవిగా ఉంటాయి. పైగా అవి తలకు ఇరువైపులా అమర్చబడి ఉండటం వల్ల వాటికి అద్భుతమైన సైడ్ విజన్ లభిస్తుంది. ఆకాశంలో ఎగురుతున్నప్పుడు చుట్టుపక్కల ఉండే ప్రమాదాలను, కింద ఉన్న వేటను ఒకేసారి స్క్యాన్ చేయడానికి ఈ అమరిక సహాయపడుతుంది.

**మనుషులకు కనపడనిది కూడా..**

రంగులను చూడటంలో కూడా గద్దలదే పైచేయి. మనుషుల కళ్లల్లో మూడు రకాల కలర్ రిసెప్టర్లు ఉంటాయి. ఇవి మనకు ప్రాథమిక రంగులైన ఎరుపు, ఆకుపచ్చ, నీలం కలయికలను చూపిస్తాయి. అయితే గద్దలకు నాలుగు రకాల కలర్ రిసెప్టర్లు ఉంటాయి. ఆ అదనపు రిసెప్టర్ సహాయంతో అవి మానవ కంటికి కనిపించని అల్ట్రావైలెట్ కిరణాలను కూడా చూడగలవు. ఇది వాటి వేటకు ఎలా ఉపయోగపడుతుందంటే.. చిన్న చిన్న క్షీరదాలు వెళ్లేటప్పుడు వదిలే మూత్రపు జాడలు అల్ట్రావైలెట్ కాంతిని ప్రతిబింబిస్తాయి. ఆ వెలుగును బట్టి గద్దలు తమ ఎర ఎక్కడుందో ఈజీగా కనిపెట్టేస్తాయి.బైఫోకల్ విజన్ వేటాడే సమయంలో గాల్లోంచి కిందకు అత్యంత వేగంగా దూసుకొచ్చేటప్పుడు, గద్దలు తమ ఫోకస్‌ను క్షణాల వ్యవధిలో మార్చుకోగలవు. మనుషుల కంటిలో ఒకే ఒక ఫోవియా ఉంటే, గద్దల కళ్లల్లో రెండు ఫోవియాలు ఉంటాయి. దీనివల్ల వీటికి బైఫోకల్ విజన్ లభిస్తుంది. అంటే అవి ఒకే సమయంలో వేర్వేరు దూరాల్లో ఉన్న వస్తువులపై ఏకకాలంలో సమానంగా ఫోకస్ చేయగలవు. ఈ వ్యత్యాసాలన్నీ ఆయా జీవులు తమ పర్యావరణంలో బ్రతకడానికి నేర్చుకున్న పాఠాలే. గద్దలు అగ్రశ్రేణి వేటగాళ్లు కాబట్టి వాటి మనుగడ కోసం అంత పదునైన చూపు, అల్ట్రావైలెట్ విజన్ అవసరమయ్యాయి. మరోవైపు మానవుల చూపు ఆహారాన్ని సేకరించడానికి, పనిముట్లు తయారు చేయడానికి, సమాజంలో తోటి మనుషుల ముఖ కవళికలను, భావాలను గుర్తించడానికి అనుకూలంగా రూపాంతరం చెందింది. గద్దల వంటి సుదూర చూపు మనకు లేకపోయినా.. అతి దగ్గరి పనులను అత్యంత సూక్ష్మంగా చేయగల అద్భుత దృష్టి మన సొంతం.

# పాము, ముంగిస మధ్య ఉన్న పగ ఏంటి? 99 శాతం మందికి తెలియని నిజం

తెలంగాణ పత్రిక ప్రతినిధి



పాము-ముంగిస పోరాటం వ్యక్తిగత పగ కాదు, ప్రకృతిలో ఆహారం, మనుగడ కోసం జరిగే సహజమైన పోటీ. ముంగిస తన చురుకుదనంతో పాము దాడులను తప్పించుకుంటూ, సరైన సమయం చూసి దాడి చేస్తుంది. విషానికి పూర్తిగా అతీతం కాకపోయినా, కొన్ని రకాల విషాలకు కొంత నిరోధకత ఉంటుంది. పాము కనిపించగానే ముంగిస వెంటాడి చంపేస్తుందని మనం చిన్నప్పటి నుంచే వింటూ వస్తున్నాం. సినిమాలు, జానపద కథలు కూడా ఈ రెండింటిని బద్ధ శత్రువులుగా చూపించాయి. దీంతో ముంగిసకు పాముపై వ్యక్తిగత పగ లేదా కోపం ఉంటుందని చాలామంది భావిస్తారు. అయితే వాస్తవానికి ఇది పగతో జరిగే పోరాటం కాదు. ప్రకృతిలో ఆహారం, ఆత్మరక్షణ కోసం జరిగే సహజ పోటీ మాత్రమే. ముంగిస ఒక మాంసాహార జంతువు. ఇది ఎలుకలు, బల్లులు, కప్పలు, పక్షుల గుడ్లు, చిన్న జంతువులతో పాటు అవకాశం దొరికితే పాములను కూడా ఆహారంగా తీసుకుంటుంది. మరోవైపు, పాములు కూడా చిన్న జంతువులను వేటాడుతాయి. కొన్ని విషపూరిత పాములు ముంగిస పిల్లలకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. అందుకే ముంగిస తన పరిసరాల్లో పాము కనిపిస్తే వెంటనే అప్రమత్తమై దానిపై దాడి చేస్తుందిముంగిస పాముతో పోరాడటంలో అసాధారణ నైపుణ్యం కలిగి ఉంటుంది. దాని శరీరం అత్యంత చురుకుగా ఉండటంతో పాము చేసే వేగవంతమైన దాడులను తప్పించుకోగలదు. సరైన సమయం చూసి పాము తల లేదా మెడ భాగాన్ని బలంగా కొరికి చంపేస్తుంది. ఈ వ్యూహమే దానిని పాములకు గట్టి ప్రత్యర్థిగా నిలబెడుతుంది. చాలామంది ముంగిసకు పాము విషం ఏమాత్రం పనిచేయదని నమ్ముతారు. కానీ అది పూర్తిగా నిజం కాదు. ముంగిస శరీరంలోని కొన్ని ప్రత్యేక జీవరసాయన లక్షణాల వల్ల కొన్ని రకాల పాముల విషానికి కొంతవరకు నిరోధకత ఉంటుంది. అయితే పెద్ద మొత్తంలో విషం శరీరంలోకి చేరితే ముంగిస కూడా చనిపోయే ప్రమాదం ఉంది. అంటే అది పూర్తిగా విషానికి అతీతం కాదు. అలాగే ప్రతి పామును చూసి ప్రతి ముంగిస దాడి చేయదు. ఆకలి లేకపోతే లేదా ప్రమాదం అనిపించకపోతే కొన్ని సందర్భాల్లో పామును పట్టించుకోకుండా వెళ్లిపోతుంది. అదే విధంగా పాము కూడా అవకాశం ఉంటే పోరాటాన్ని తప్పించుకుని పారిపోవడానికే ప్రయత్నిస్తుంది. అందువల్ల పాము, ముంగిస మధ్య కనిపించే పోరాటాన్ని వ్యక్తిగత శత్రుత్వంగా కాకుండా, ప్రకృతిలోని ఫుడ్ చైన్, మనుగడ కోసం జరిగే సహజ పోరాటంగా చూడాలి. ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో ఈ రెండు జీవులూ కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే వాటి మధ్య జరిగే సంఘటనలను అపోహలతో కాకుండా శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకోవడం అవసరం.

# వర్షం పడే ముందు కప్పలు ఎందుకు అరుస్తాయ్..? దీని వెనుక ఉన్న అసలు రహస్యం ఇదే..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రకృతిలోని ప్రతి జీవికీ వాతావరణ మార్పులను తట్టుకునే, ముందే గ్రహించే అద్భుతమైన శక్తులు ఉంటాయి. కప్పల అరుపులు మనకు కేవలం శబ్దాలుగా అనిపించినా, అది అవి ప్రకృతికి తెలిపే కృతజ్ఞత, అలాగే తమ ఉనికిని చాటుకునే ఒక అందమైన ప్రయత్నం. కాబట్టి ఇకపై మీ ఇంటి పరిసరాల్లో కప్పలు అరిస్తే, త్వరలోనే వరుణ దేవుడు కరుణించబోతున్నాడని అర్థం చేసుకోండి ప్రకృతి సృష్టించే వింతలు, విశేషాలు ఎప్పుడూ మనల్ని ఆశ్చర్యపరుస్తూనే ఉంటాయి. అందులో ఒకటి వర్షానికి, కప్పల అరుపులకు ఉన్న విడదీయరాని బంధం. ఆకాశంలో మబ్బులు కమ్మకముందే, వాన రాకను పసిగట్టి కప్పలు ఎందుకు అంత గట్టిగా అరుస్తాయో తెలుసా? దీని వెనుక కేవలం వాతావరణ మార్పులే కాదు, ప్రకృతి దాచిన ఒక ఆసక్తికరమైన జీవన రహస్యం కూడా దాగి ఉంది. ఆ విశేషాలు మీకోసంతాతల కాలం నాటి అంచనా.. ఇప్పుడు శాస్త్ర సాంకేతికత.. ఒకప్పుడు మన పెద్దవాళ్లు ఆకాశం వైపు చూసి, గాలి దిశను బట్టి వర్షం ఎప్పుడు పడుతుందో చాలా కచ్చితంగా చెప్పేవారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఒక నమ్మకం ఉంది. ఎండకాలం ముగిసి, వర్షాకాలం మొదలయ్యే సమయంలో ఎక్కడైనా కప్పల బెకబెక శబ్దాలు వినిపిస్తే.. “ఇక వాన పడటం ఖాయం” అని పెద్దలు తేల్చేస్తారు. అయితే ఇది కేవలం మూఢనమ్మకం మాత్రమే కాదు, దీని వెనుక బలమైన శాస్త్రీయ కారణాలు ఉన్నాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. నీరు, తేమ లేకపోతే కప్పలు బతకలేవు.. కప్పలు ఉభయచర జీవులనే సంగతి మనకు తెలిసిందే. ఇవి నీటిలోనూ, భూమిపైనా జీవించగలవు. కానీ వీటికి అన్నింటికంటే ముఖ్యంగా కావాల్సింది శరీరానికి సరిపడా తేమ. కప్పలు తమ చర్మం ద్వారా కూడా శ్వాస తీసుకుంటాయి. అందువల్ల వాటి చర్మం ఎల్లప్పుడూ తడిగా, జిగటగా ఉండాలి. పొడి వాతావరణాన్ని ఇవి అస్సలు తట్టుకోలేవు. అందుకే ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు భూమి లోపలి పొరల్లోకి వెళ్లి దాక్కునే కప్పలు, వాతావరణంలో తేమ శాతం పెరగగానే ఒక్కసారిగా బయటకు వస్తాయివర్షపు వాసనను ముందే పసిగట్టే అద్భుత శక్తి.. వర్షం పడటానికి కొద్దిసేపటి ముందే గాలిలో వచ్చే మార్పులను, తేమను కప్పలు చాలా సులువుగా పసిగట్టగలవు. వాన చినుకులు నేలపై పడకముందే వచ్చే ఆ మట్టి వాసన వీటికి అమితమైన ఆనందాన్ని ఇస్తుంది. ఎందుకంటే వర్షపు నీటిలో ఈదడం, తడవడం కప్పలకు చాలా ఇష్టం. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తమకు అనుకూలమైన వాతావరణం వస్తోందని తెలియగానే, అవి సంతోషంతో గంతులు వేస్తూ అరుస్తాయి. అసలు రహస్యం: అది కేవలం అరుపు కాదు.. ప్రేమ పిలుపు.. శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం, వర్షాకాలం అనేది కప్పల పునరుత్పత్తి కాలం. అంటే అవి తమ వంశాన్ని వృద్ధి చేసుకునే సమయం అన్నమాట. ఈ సమయంలో వర్ష సూచనలు కనిపించగానే, మగ కప్పలు ఆడ కప్పలను ఆకర్షించడం కోసం ఒక విధమైన ప్రత్యేక శబ్దాలతో గట్టిగా అరుస్తాయి. ఈ బెకబెక శబ్దాలు ఆడ కప్పలకు పంపే ప్రేమ సంకేతాలు. దాంతో పాటు, వర్షాలు పడితే వీటికి ఆహారంగా దొరికే చిన్న చిన్న పురుగులు, కీటకాలు కూడా సమృద్ధిగా లభిస్తాయి. అందుకే కప్పలకు వర్షాకాలం అంటేనే పండగ లాంటిది. ఆ సంతోషంలోంచే ఆ శబ్దాలు వస్తాయి.




# బోటి కర్రీ అంటేనే కొంతమంది చాలా ఇష్టంతో కోరి కోరి తింటారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

మేక బోటి ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలతో నిండిన సంప్రదాయ వంటకం. ఐరన్, విటమిన్ దీ12, ప్రోటీన్లు, జింక్ సమృద్ధిగా ఉండే బోటి కర్రీని సరైన పద్ధతిలో తయారు చేస్తే ప్రత్యేకమైన వాసన లేకుండా ఎంతో రుచిగా ఆస్వాదించవచ్చు. ఇంట్లోనే సులభంగా తయారుచేసుకునే ఈ తెలుగు స్టైల్ బోటి కర్రీ రెసిపీతో అన్నం, రోటీలకు అద్భుతమైన కాంబినేషన్ సిద్ధమవుతుంది. తెలుగు రాష్ట్రాల్లోని చాలా మంది మేక బోటిని ఇష్టంగా తింటారు.. మేక బోటి (మేక పేగులు, కడుపు భాగం) ఆరోగ్యానికి మేలు చేసే ఒక సంప్రదాయ వంటకం.. మటన్ బోటీలో ఐరన్, విటమిన్ దీ12, ప్రోటీన్లు, జింక్ వంటి అద్భుతమైన పోషకాలు ఉంటాయి.. ఇవి రక్తహీనతను తగ్గించడం, రోగనిరోధక శక్తిని పెంపొందించడం.. జీర్ణక్రియను మెరుగుపరచడంలో ఎంతో సహాయపడతాయి.. బోటిని పలు విధాలుగా ఇష్టంగా వండుతారు.. కర్రీ అలాగే.. ఫ్రైగా వండుకుని తింటారు.. అయితే, బోటి మాంసం నుండి వచ్చే ప్రత్యేకమైన వాసన కొందరికి ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ రెసిపీ ద్వారా, మీరు వాసన లేకుండా, అత్యంత రుచికరమైన బోటి కర్రీని



సులభంగా ఇంట్లో తయారు చేసుకోవచ్చు.. అదెలాగో ఈ కథనంలో తెలుసుకుందాం. బోటీ కర్రీ తయారీకి కావలసినవి: బోటి: (శుభ్రం చేసి ఉడికించినది) నూనె, ఉప్పు, పసుపు, కారం, అల్లం వెల్లుల్లి పేస్ట్, షాజీరా, జీలకర్ర, పచ్చిమిర్చి, తో అత్యంత రుచికరమైన పదార్థంగా సంతోషంగా తింటారు

# రేషన్ కార్డు, కొత్త ఫించన్ల కోసం ఎదురు చూసే వారికి గుడ్‌న్యూస్.. అప్లై చేసిన 48 గంటల్లోనే..

రాష్ట్రంలో రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి తెలంగాణ సర్కార్ అదిరిపోయే శుభవార్త చెప్పింది. అర్హులైన ప్రతి ఒక్కరికి ధరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోనే రేషన్ కార్డును జారీ చేసే విధంగా వ్యవస్థను తీర్చి దిద్దామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అర్హత గల ప్రతి ఫ్యామిలీకి వీలైనంత వేగంగా సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంలో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి తెలంగాణ ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త చెప్పింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోనే రేషన్ కార్డును జారీ చేసే విధంగా వ్యవస్థను తీర్చిదిద్దామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అర్హత గల ప్రతి కుటుంబానికి వీలైనంత వేగంగా సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నాంపల్లి, చాంద్రాయణగుట్ట ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ విషయాలను వెల్లడించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అన్ని పథకాలు అందేలా చూస్తామని స్పష్టం చేశారు

**వేగవంతమైన సేవలు**

లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న ఒకటి రెండ్రోజుల్లోనే రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదని మంత్రి తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రేషన్ ద్వారా సన్న బియ్యాన్ని అందిస్తున్నామని, దీనివల్ల పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. రేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ, ప్రతి కుటుంబానికి ప్రయోజనాలు చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని వివరించారు

**ఓఆర్ఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు**

ఇళ్లు లేక ఇబ్బంది పడుతున్న పేదలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు (ORR) పరిధిలో సుమారు లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఇళ్ల కేటాయింపునకు సంబంధించిన అర్హుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటిస్తామని, ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా కేవలం అర్హులైన పేదలకు మాత్రమే ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు.

**రెండు లక్షల మంది ఒంటరి మహిళలకు కొత్త పెన్షన్లు**

మహిళల సంక్షేమానికి ప్రస్తుత ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే త్వరలోనే రాష్ట్రంలో సుమారు రెండు లక్షల మంది ఒంటరి మహిళలకు కొత్తగా పెన్షన్లు జారీ చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా సమాజంలో ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు వంటి కీలక పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు పూర్తి అండగా నిలిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ఉద్యోగాల భర్తీపై పోలీస్ శాఖ కీలక ప్రకటన.. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఖాళీలు ఉన్నాయో తెలుసా..?

తెలంగాణలో పోలీస్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ప్రభుత్వం బిగ్ గుడ్ న్యూస్ చెప్పింది. మొత్తం 7,437 పోస్టుల భారీ భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక ప్రకటన విడుదల చేసింది. పోలీస్ శాఖతో పాటు ఫైర్, జైళ్లు, ఎస్పీఎఫ్ విభాగాల్లో త్వరలోనే నోటిఫికేషన్లు రానున్నాయి. ఈ వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాంపోలీస్ కొలువు సాధించాలనే పట్టుదలతో ఉన్న నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం అదిరిపోయే గుడ్ న్యూస్ అందించింది. రాష్ట్రంలో భారీగా పోలీస్ ఉద్యోగాల భర్తీకి సర్కారు అనుమతినిచ్చింది. మొత్తం 7,437 పోస్టుల నియామకాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఆదివారం అధికారిక ప్రెస్ నోట్‌ను విడుదల చేసింది. పోలీస్ శాఖతో పాటు ఫైర్, జైళ్లు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఎస్ఐ, ఏఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈ నియామకాలకు సంబంధించిన పూర్తి వివరాలు, ఏ ఏ శాఖల్లో ఎన్ని ఖాళీలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.పోలీస్ శాఖ (మొత్తం ఖాళీలు: 5,000)

పోలీస్ శాఖలో ఎస్ఐ, ఏఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులు కలిపి 5000 ఖాళీల భర్తీకి ప్రభుత్వం జీవో నంబర్ 78 ద్వారా అనుమతి ఇచ్చింది.

పోలీస్ కానిస్టేబుల్ (సివిల్): 3,697 పోస్టులు
పోలీస్ కానిస్టేబుల్ (AR): 1,052 పోస్టులు
సబ్ ఇన్‌స్పెక్టర్ (సివిల్): 148 పోస్టులు
అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (FPB): 23 పోస్టులు
రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (AR): 14 పోస్టులు
రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (TGSP): 12 పోస్టులు
కానిస్టేబుల్ (డ్రైవర్ -- PTO): 20 పోస్టులు
కానిస్టేబుల్ (SARCPL): 24 పోస్టులు
రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (SARCPL): 3 పోస్టులు
కానిస్టేబుల్ (మెకానిక్ -- PTO): 7 పోస్టులు
స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ -- SPF

జీవో నంబర్ 84 ద్వారా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో భారీగా ఉద్యోగాల భర్తీకి అనుమతి లభించింది.

# కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ తప్పనిసరి

పదేళ్లపాటు ఇరిగేషన్‌శాఖను బీఆర్ఎస్ నాశనం చేసిందని,బీఆర్ఎస్ ఏది ముట్టుకుంటే అది నాశనమని,దోచుకోడానికే ప్రాజెక్టులు కట్టారని,రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేస్తే దాంట్లో కాళేశ్వరం తప్ప ఏం లేదని,కన్నెపల్లి పంపు హౌస్ ఆన్ చేయాలని అడుగుతున్నారు.ప్రాజెక్టులు సరిగ్గా కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు' అని నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం (కేఎల్ఐఎస్) బ్యారేజీల పరిస్థితిపై ఆదివారం రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు.కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పరిధిలోని బ్యారేజీల కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాలంటే వాటిని శాస్త్రీయ పద్ధతిలో పునరుద్ధరించడం అత్యవసరమని మంత్రి స్పష్టం చేశారు.ఇంజనీరింగ్ ప్రమాణాలు, భద్రతా అంశాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.రాజకీయ ప్రయోజనాల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంజనీరింగ్ భద్రత విషయంలో రాజీ పడిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.ఈ నేపథ్యంలో మూడు కాళేశ్వరం బ్యారేజీల పునాదులు బలహీనంగా ఉన్నాయని,వాటి నిర్మాణ నాణ్యతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలను నిపుణుల కమిటీలు ఇప్పటికే పరిశీలిస్తున్నాయని,వారి నివేదికల ఆధారంగా అవసరమైన పునరుద్ధరణ చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. ప్రజల ప్రాణాలు,ప్రభుత్వ ఆస్తుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.కాళేశ్వరం వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు రాష్ట్ర వ్యవసాయానికి కీలకమైనవని,అందువల్ల వాటి భద్రత,పనితీరును దీర్ఘకాలిక దృష్టితో పరిశీలిస్తున్నామని చెప్పారు.శాశ్వత పరిష్కారం దిశగా శాస్త్రీయ ప్రమాణాలతోనే పునర్నిర్మాణం,మరమ్మతు పనులు చేపడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# దేశవ్యాప్తంగా భారీ వర్షాల హెచ్చరిక...!

**తెలంగాణకు అతి భారీ వర్షాల సూచన**

దేశంలోని పలు రాష్ట్రాల్లో బలమైన అల్పపీడనం ప్రభావంతో రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.ముఖ్యంగా తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం..గుజరాత్, కొంకణ్-గోవా,మధ్య మహారాష్ట్ర, ఒడిశా,పశ్చిమ మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 7 నుంచి 20 సెంటీమీటర్ల వరకు అతి భారీ వర్షాలు,కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్లకు పైగా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని,అలాగే తీర కర్ణాటక,తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్,తూర్పు రాజస్థాన్, తెలంగాణ,విదర్భ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.ఇక అండమాన్-నికోబార్ దీవులు, అస్సాం-మేఘాలయ,కోస్తా ఆంధ్రప్రదేశ్,గంగా పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్,అంతర్గత కర్ణాటక,కేరళ-మాహె,మరాఠ్వాడా, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర,తమిళనాడు-పుదుచ్చేరి-కరైకల్, ఉత్తరాఖండ్,పశ్చిమ రాజస్థాన్ తదితర ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.



కర్ణాటక, లక్షద్వీప్,రాయలసీమ ప్రాంతాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.ప్రజలు అనవసర ప్రయాణాలు చేయకుండా ఉండాలని,నదులు,వాగులు, చెరువుల సమీప ప్రాంతాల్లో నివసించే వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,వర్షాల సమయంలో విద్యుత్ తీగలు,నీటితో నిండిన లోతట్టు ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## బిజినెస్

# ఏఐ హైరింగ్ జోరు




దేశీయ ఐటీ సేవల రంగంలో నియామకాల వేగం మందగించిన ప్పటికీ, కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యా లకు డిమాండ్ మాత్రం వేగంగా పెరుగుతోంది. మారుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా తమ వ్యాపార నమునాలను పునర్ వ్యవస్థీక రిస్తుండటంతో ఏఐ నిపుణుల భర్తీకి కంపెనీలు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు నౌకరీ.కామ్ తన తాజా జాబ్‌సీక్ నివేదికలో వెల్లడించింది. జూన్ నెలలో ఐటీ రంగంలో మొత్తం నియమాకాలు వార్షిక ప్రాతిపదికన 3 శాతం తగ్గగా, ఏఐ సంబంధిత నియామకాలు 16 శాతం పెరిగినట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా 1.5 లక్షలకు పైగా కంపెనీల ఉద్యోగ ప్రకటనల ఆధారంగా నౌకరీ.కామ్ ఈ నివేదికను రూపొందించింది. కాగా ఏఐ ఇప్పుడు అదనపు నైపుణ్యం మాత్రమే కాకుండా సంస్థలకు కీలక సామర్థ్యంగా మారుతుండటంతో భవిష్యత్‌లో ఈ ప్రత్యేక సాంకేతిక నైపుణ్యాలు కలిగిన సిబ్బందికి డిమాండ్ మరింత పెరిగే అవకాశముందని ఇన్ఫో ఎడ్జ్ (నౌకరీ మాతృ సంస్థ) సీఈఓ హితేష్ ఒబెరాయ్ తెలిపారు. దీర్ఘకాలంలో ఐటీ రంగంలో నియామకాలు మరింత మందగించే అవకాశముందని దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పేర్కొంది. సంస్థల్లో సంప్రదాయ ఉద్యోగుల సంఖ్య, ఏఐ ఏజెంట్ల సంఖ్య దాదాపు సమాన స్థాయిని చేరుకునే దిశగా పరిశ్రమ కదులుతోందని టీసీఎస్ అభిప్రాయపడింది. ఏఐ డేటా సెంటర్లతో ఇంజనీర్లకు భారీ డిమాండ్: ఏఐ డేటా సెంటర్లు ఇతర మౌలిక వసతుల నిర్మాణం వేగం పుంజుకోవడంతో మెకానికల్, ఎలక్ట్రికల్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ వంటి కోర్ విభాగాలకూ భారీ డిమాండ్ ఏర్పడుతోంది. ముఖ్యంగా విద్యుత్ వ్యవస్థలు, కూలింగ్ టెక్నాలజీ, థర్మల్ మేనేజ్‌మేంట్, డేటా సెంటర్ నిర్మాణ రూపకల్పనలో నైపుణ్యం కలిన ఇంజనీర్లను కంపెనీలు పెద్దఎత్తున నియమించుకుంటుండంతో ఈ విభాగాల్లో వేతనాలు గణనీయంగా పెరుగుతున్నాయి. అలాగే, ఏఐ రంగంలో ఉద్యోగ అవకాశాలు కేవలం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకే పరిమితం కాకుండా విద్యుత్, శీతలీకరణ, పారిశ్రామిక మౌలిక సదుపాయాల రంగాలకు కూడా విస్తరిస్తున్నాయి. దేశంలో డేటా సెంటర్ల నిర్వహణ సామర్థ్యం 2025లో 1.6 గిగావాట్లు ఉండగా, ఇది 2030 నాటికి 5 గిగావాట్లకు పెరగనుందని అంచనా.

## స్పోర్ట్స్

# పాకిస్థాన్ క్రికెట్‌లో నాటకీయ పరిణామం.. మళ్లీ టెస్టు కెప్టెన్‌గా బాబర్ ఆజం




పాకిస్థాన్ క్రికెట్ జట్టు టెస్టు కెప్టెన్సీ పగ్గాలు మరోసారి స్టార్ బ్యాటర్ బాబర్ ఆజంకే దక్కాయి. గతంలో కెప్టెన్సీకి వీడ్కోలు పలికిన అతడిని, రాబోయే వెస్టిండీస్, ఇంగ్లండ్ పర్యటనలకు సారథిగా నియమిస్తూ పాకిస్థాన్ సెలెక్షన్ కమిటీ నిర్ణయం తీసుకుంది. లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియంలో జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నేడు ఈ కీలక ప్రకటన చేసింది. వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్, ఆ తర్వాత ఇంగ్లండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌లలో బాబర్ ఆజం జట్టును నడిపించనున్నాడు. జులై 25 నుంచి ఆగస్టు 6 వరకు వెస్టిండీస్ పర్యటన, ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 13 వరకు ఇంగ్లండ్ పర్యటన జరగనుంది. ఈ పర్యటనల కోసం వేర్వేరు జట్లను ప్రకటించారు. వెస్టిండీస్ టూర్‌కు 16 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేయగా, ఇంగ్లండ్ సిరీస్ కోసం 17 మందిని ఎంపిక చేశారు. ఇంగ్లండ్ జట్టులో సౌద్ షకీల్ పేరును చేర్చినా, అతని ఎంపిక ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుందని సెలెక్టర్లు స్పష్టం చేశారు. బాబర్ కెప్టెన్సీ ప్రస్థానంలో ఇది ఒక ముఖ్యమైన మలుపు. 2023లో భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్‌లో పాకిస్థాన్ గ్రూప్ దశలోనే నిష్క్రమించడంతో బాబర్ నైతిక బాధ్యత వహిస్తూ అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత షాన్ మసూద్ టెస్టు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. అయితే, 2024 మార్చిలో బాబర్‌ను మళ్లీ వన్డే, టీ20 కెప్టెన్‌గా నియమించారు. కానీ, ఆ ప్రయాణం కేవలం ఆరు నెలలకే ముగిసింది. 2024 అక్టోబర్‌లో అతను మళ్లీ వైట్-బాల్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు.



## ఘనంగా ప్రారంభమైన నార్నే నితిన్ కొత్త సినిమా ఇద్దరు హీరోయిన్లతో!

-నార్నే నితిన్ హీరోగా కేవీఎన్ ప్రొడక్షన్స్ కొత్త సినిమా
-పూజా కార్యక్రమాలతో ప్రారంభం
-అనిఖా సురేంద్రన్, మేఘా శెట్టి హీరోయిన్లుగా ఎంపిక
-రాధా కృష్ణ రెడ్డి దర్శకత్వం
-ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ కెమెరామెన్‌గా బాధ్యతలు

యంగ్ టైగర్ ఎన్టీఆర్ బావమరిది, యువ హీరో నార్నే నితిన్ తన కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇంకా పేరు పెట్టని ఈ సినిమాకు చచీచీ5 అనే వర్కింగ్ టైటిల్‌తో హైదరాబాద్‌లో ఆదివారం పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ చిత్రంలో నితిన్ సరసన ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. 'బుట్టబొమ్మ' ఫేమ్ అనిఖా సురేంద్రన్, కన్నడ నటి మేఘా శెట్టి కథానాయికలుగా ఎంపికయ్యారు.ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, రాధా కృష్ణ రెడ్డి దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కనుంది. ముహూర్తపు షాట్‌కు నిర్మాత వెంకట్ కె. నారాయణ క్లాప్ కొట్టగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. కళ్యాణ్ శంకర్ తొలి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తుండగా, 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి చిత్రాలకు పనిచేసిన సెంథిల్ కుమార్ సినిమాటో గ్రాఫర్‌గా వ్యవహరించనుండటం విశేషం. పూజా కార్యక్రమాల అనంతరం చిత్ర యూనిట్ త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ అందిస్తామని ప్రకటించింది. ఈ వేడుకకు పలువురు సినీ ప్రముఖులు హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

## అందరూ ఎదురుచూస్తున్న మెలోడీ- అఖిల్ 'లెనిన్' నుంచి 'జయమంగళం' పాట రిలీజ్

-అక్కినేని అఖిల్ 'లెనిన్' చిత్రం నుంచి ఆసక్తికరమైన పాట విడుదల
'-జయమంగళం' పేరుతో లిరికల్ వీడియోను రిలీజ్ చేసిన మేకర్స్
-తమన్ స్వరపరిచిన ఈ మెలోడీకి మంచి స్పందన
-జులై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న 'లెనిన్'
-నేడు తిరుపతిలో ప్రీ రిలీజ్ ఈవెంట్



అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటిస్తున్న కొత్త చిత్రం 'లెనిన్'. ఈ సినిమా నుంచి అభిమానులు ఎంతో ఆసక్తి గా ఎదురుచూస్తున్న పాటను చిత్రబృందం విడుదల చేసింది. 'జయమంగళం' పేరుతో వచ్చిన ఈ మెలోడీ సాంగ్ పూర్తి లిరికల్ వీడియోను ఆదివారం రిలీజ్ చేశారు. "అందరూ అడిగిన మెలోడీ... అందరూ ఎదురుచూస్తున్న మెలోడీ" అంటూ చిత్ర యూనిట్ ఈ పాటను ప్రేక్షకులకు అందించింది. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ స్వరపరిచిన ఈ మెలోడీ పాటకు శ్రోతల నుంచి మంచి స్పందన లభిస్తోంది. పాటలోని సాహిత్యం, ట్యూన్ సంగీత ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగార్జున అక్కినేని, సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. అందులో భాగంగా విడుదలైన ఈ ఫస్ట్ సింగిల్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రానికి నవీన్ నూలి ఎడిటర్‌గా, లియోన్ బ్రిట్టో సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. 'లెనిన్' చిత్రాన్ని జులై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. నేడు 'లెనిన్' చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్ తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించనున్నారు.

## కల్యాణ్ రామ్ బర్త్‌డే ట్రీట్.. 'వెంకీ-అనిల్ రావిపూడి' మూవీ నుంచి ఫస్ట్‌లుక్ విడుదల!

- కల్యాణ్ రామ్ పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమా పోస్టర్ విడుదల
- వెంకటేశ్, కల్యాణ్ రామ్ మల్టీస్టారర్ నుంచి ఫస్ట్ లుక్
- సంప్రదాయ గెటప్‌లో ఆకట్టుకుంటున్న నందమూరి హీరో
- తన మొదటి హీరో కల్యాణ్ రామ్ అంటూ దర్శకుడి భావోద్వేగ పోస్ట్



నందమూరి కల్యాణ్ రామ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. విక్టరీ వెంకటేశ్, కల్యాణ్ రామ్ కలిసి నటిస్తున్న భారీ మల్టీస్టారర్ సినిమా నుంచి స్పెషల్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో కల్యాణ్ రామ్ పూర్తి సంప్రదాయ గెటప్‌లో పంచెకట్టుతో కనిపిస్తూ ఫ్యాన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు అనిల్ రావిపూడి సోషల్ మీడియా వేదికగా కల్యాణ్ రామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఓ భావోద్వేగ పోస్ట్ చేశారు. "నా మొదటి సినిమా 'పటాస్'కు అవకాశం ఇచ్చి, ఒక కొత్త దర్శకుడిని నమ్మిన నా మొదటి హీరో, నా బెస్ట్ బడ్డీ కల్యాణ్ రామ్‌కు థ్యాంక్స్. ఈ సినిమాలో ఆయన్ను కొత్త అవతారంలో చూపించబోతున్నందుకు ఎగ్జైటింగ్‌గా ఉంది" అని పేర్కొన్నారు. అంతేగాక ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను 2027 సంక్రాంతి పండుగకు థియేటర్లలోకి తీసుకురానున్నట్లు అనిల్ రావిపూడి అధికారికంగా ప్రకటించారు. 'పటాస్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడం, దీనికి విక్టరీ వెంకటేశ్ కూడా తోడవడంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. షైన్ స్క్రీన్స్, సురేశ్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేశ్, కృతి శెట్టి కీలక పాత్రలు పోషిస్తుండగా, జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

## మూడోసారి ఓ ఇంటివాడైన ఆమిర్ ఖాన్... గౌరీ స్ప్రాట్ తో నిరాడంబరంగా వివాహం



బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. ఆయన తన స్నేహితురాలు గౌరీ స్ప్రాట్‌ను ఆదివారం వివాహం చేసుకున్నారు. అతికొద్ది మంది కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ముంబైలో ఈ వేడుక నిరాడంబరంగా జరిగింది. ఇది ఆమిర్ ఖాన్‌కు మూడో వివాహం. ఈ వేడుకలో ఆమిర్ ఖాన్, గౌరీ స్ప్రాట్ క్రీమ్, లేత గోధుమ రంగు సంప్రదాయ దుస్తుల్లో మెరిశారు. వివాహ పత్రాలపై ఆమిర్ సంతకం చేస్తున్న ఫోటోను ఆయన ప్రతినిధి విడుదల చేశారు. ఈ పెళ్లికి ఆమిర్ మొదటి భార్య పిల్లలు జునైద్ ఖాన్, ఇరా ఖాన్‌తో పాటు, రెండో భార్య కుమారుడు ఆజాద్ రావు ఖాన్ కూడా హాజరయ్యారు. నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నా, దర్శకుడు అశుతోష్ గోవారికర్, నటుడు వీర్ దాస్, రాజకీయ నాయకుడు రాజ్ థాకరే వంటి ప్రముఖులు ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గత మార్చిలో తన 60వ పుట్టినరోజున గౌరీతో పెళ్లి విషయాన్ని ఆమిర్ ఖాన్ అధికారికంగా ప్రకటించారు. "జులై 5న ఇంట్లోనే చాలా సింపుల్‌గా పెళ్లి చేసుకుంటున్నాం. ఇరు కుటుంబాలు, కొద్దిమంది స్నేహితులు మాత్రమే హాజరవుతారు" అని ఆయన అప్పుడు తెలిపారు. ఆమిర్ ఖాన్ 1986లో రీనా దత్తాను వివాహం చేసుకుని, 2002లో విడిపోయారు. ఆ తర్వాత 2005లో కిరణ్ రావును పెళ్లి చేసుకుని, 2021లో విడాకులు తీసుకున్నారు. ఇక గౌరీ స్ప్రాట్ ఫ్యాషన్ రంగంలో పనిచేశారు. గతంలో ఆమెకు వివాహమై ఒక కుమారుడు ఉన్నాడు. గౌరీ, తాను 25 ఏళ్లుగా స్నేహితులమని, ఇటీవలే ప్రేమలో పడ్డామని అమీర్ కొంతకాలం కిందట వెల్లడించారు.

## నాకు విజయాలే కొత్త.. ఫెయిల్యూర్స్ కాదు



టాలీవుడ్ విలక్షణ నటుడు సత్యదేవ్ తన సినీ ప్రయాణంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు అపజయాలు కొత్తేమీ కాదని, విజయాలే కొత్తగా అనిపిస్తాయని ఆయన పేర్కొన్నారు. తన తాజా చిత్రం 'రావు బహదూర్' ప్రచార కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సత్యదేవ్ ఈ విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "నాకు అపజయాలు కొత్త కాదు, విజయాలే కొత్తగా అనిపిస్తాయి. నేను నటించిన చిత్రాల్లో కొన్ని మాత్రమే ఆశించిన విజయాన్ని అందుకున్నాయి. ఫలితంతో సంబంధం లేకుండా ప్రతి సినిమాకూ పూర్తి నిబద్ధతతో పనిచేశాను. కొన్ని చిత్రాలపై భారీ అంచనాలు ఉన్నప్పటికీ, విడుదల తర్వాత ఫలితాలు నిరాశపరిచిన సందర్భాలు ఉన్నాయి" అని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం 'రావు బహదూర్' చిత్రానికి లభిస్తున్న ఆదరణ పట్ల సత్యదేవ్ హర్షం వ్యక్తం చేశారు. వెంకటేష్ మహా దర్శకత్వంలో తెరకెక్కిన 'రావు బహదూర్' జూలై 3న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రానికి మిశ్రమ స్పందన లభిస్తున్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద నిలకడైన వసూళ్లను సాధిస్తోంది. జి.ఎం.బి. ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర అంకారపు, చింతా గోపాలకృష్ణ రెడ్డి ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించారు. సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ ఈ చిత్రానికి సమర్పకులుగా వ్యవహరించడం విశేషం. చిత్ర పరిశ్రమలో ఉండే తీవ్రమైన పోటీ, ఒత్తిడి నేపథ్యంలో సత్యదేవ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

## ఆన్‌లైన్ ఆర్డర్‌లో దుర్గంధం: ఫ్యాషన్ బ్రాండ్ జారా పై నటి త్రిష ఫైర్



ప్రముఖ నటి త్రిష కృష్ణన్ అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్ 'జారా'పై సోషల్ మీడియా వేదికగా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో తాను ఆర్డర్ చేసిన దుస్తులు దుర్వాసన వస్తున్నాయని, ఇలా జరగడం ఇది వరుసగా మూడోసారని ఆమె పేర్కొన్నారు. ఈ అనుభవం అత్యంత అసహ్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ, సదరు సంస్థ తన నాణ్యతా ప్రమాణాలను మెరుగు పరచుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో జారా సంస్థను ట్యాగ్ చేస్తూ త్రిష ఒక పోస్ట్ చేశారు. "ప్రియమైన జారా.. దయచేసి మేం హోమ్ డెలివరీ కోసం ఆర్డర్ చేసిన దుస్తులు దుర్వాసన రాకుండా చూసుకోండి. వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. ఇది చాలా అసహ్యంగా ఉంది. కనీసం వాటిని ప్యాక్ చేసే ముందైనా నాణ్యతను తనిఖీ చేయండి" అంటూ ఆమె తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం 'కరుప్పు' వంటి చిత్రాలతో వార్తల్లో ఉన్న త్రిష చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆన్‌లైన్ షాపింగ్‌లో నాణ్యతా నియంత్రణ లోపాలపై ఈ పోస్ట్ సరికొత్త చర్చకు దారి తీసింది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143